
రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



## ప్రచారంలో పదనిసలు



ఉదయ్‌నగర్‌కాలనీలో చేనేత మగ్గం పనులకు కూర్చున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

### పగ్గాలిస్తే మగ్గానికి మరింత మేలుచేస్తాం

అధికారపక్ష నేతలుగా పిలిపించుకోవాలంటే ప్రజాక్షేత్రంలో ఓటర్ల మనసు గెలవాల్సిందే. నిత్యం ప్రజలతో మమేకం అవుతూ వారి బాగోగులను పట్టించుకునే వాళ్లెవరో క్షణంగా గమనించిన తర్వాతే.. ఇక్కడి ఓటరన్నలు తీర్పు ఇవ్వడం ఆనవాయితీ. గత ఐదేళ్ల కాలంలో ఎవరెవరు ఎలా వ్యవహరించినా.. ఓట్ల పండగ వచ్చేసరికి ప్రధానంగా వృత్తి పనులే జీవనాధారంగా ఉండే వర్గాలపై అన్నిపార్టీల నేతలు ఫోకస్ చేస్తున్నారు. గురువారం 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి అవ్వారి రేవతి శివలింగం తరఫున కల్వకుర్తి శాసనసభ్యుడు కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఓ చేనేత కార్మికుని ఇంటిని సందర్శించారు. చేనేత కార్మికుల సమస్యలను, అవసరాలు తెలుసుకున్నారు. తాను కూడా నేత కార్మికుడిగా మారి మగ్గం నేస్తూ.. కాసేపు నేత పనుల్లో పాల్గొని అందరినీ ఆకర్షించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే నేతన్నల తలరాతలు మార్చే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు.

– ప్రభాతవార్త, ఆమనగల్లు



ఛలోక్తులు విసురుకుంటున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి, బిజెపి నేత ఇంఛార్జి తల్లోజు ఆచారి

### శత్రువులు మిత్రులైన వేళ...

వేదికలెక్కితేనే వారు ప్రత్యర్థులు. దుమ్ము దుమ్ముగా విమర్శనాస్త్రాలు సంధిస్తారు. కొంత మంది హద్దులు దాటి తిట్ల దండకాలతోనూ దుమ్మెత్తిపోసుకుంటారు. ఎవరి గొప్పలు వారు చెప్పుకుంటూ ప్రత్యర్థి పార్టీలను తూర్పారపడతారు. ఇవన్నీ బహిరంగ సభలు, మీడియా సమావేశాల వరకే. ఎదురుబొదరు తారసపడితే ఆప్యాయత, అనురాగాలాతో ఆలింగనాలు చేసుకుంటారు. సరదా సరదాగా సంభాషించుకుంటారు. సరిగా ఇలాంటి దృశ్యమే ఆమనగల్లు మున్సిపాలిటీ 14వార్డులో గురువారం కనిపించింది. ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ ఎమ్మెల్యే కసిరెడ్డి, బిజెపి అధినేత తల్లోజు ఆచారి ఒకేచోట తారస పడ్డారు. ఒకరిని ఒకరు నవ్వుతూ పలకరించుకున్నారు. ఛలోక్తులు విసురుకున్నారు. ఈ దృశ్యం చూసిన స్థానికులకు ఇదేకదా రాజకీయం అంటూ ముసిముసి నవ్వులు నవ్వుకున్నారు.

– ప్రభాతవార్త, ఆమనగల్లు



ఎల్లంపేట మున్సిపల్ పరిధిలోని రావల్‌కోల్‌లో ఒకే వీధిలో ఒకేసారి ప్రచారం చేస్తున్న బిజెపి,టిఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు

### భిన్నత్వంలో ఏకత్వం !

ఎన్నికలంటేనే రాజకీయ వే'ఢీ' ఉంటుంది. ఒకరిపై ఒకరు విమర్శలు, ప్రతి విమర్శలు, ఆరోపణలు, ప్రత్యారోపణలతో రణరంగాన్ని తలపించే విధంగా మాటల యుద్ధాలు చూస్తూ ఉంటాం. ప్రధాన పార్టీలన్నీ ఉప్పు..నిప్పుగా మారి రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల హీట్‌ను పెంచేస్తున్న నేపథ్యంలో దీనికి భిన్నమైన దృశ్యం ఎల్లంపేట మున్సిపాలిటీలో గురువారం కనిపించింది. ఎనిమిదో వార్డులో అధికార కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ మూడు పార్టీలు ఒకే గల్లీలో ఒకేసారి తారసపడ్డారు. ఈ సంఘటన యాదృచ్ఛికమే అయినా సందర్శకులకు మాత్రం కాస్తంత కనువిందు చేసింది. పార్టీ సిద్ధాంత పరంగా ఎవరిదారి వారిదే అయినా స్థానికంగా అందరం ఒక్కటే అన్నట్టు ఈ దృశ్యం ఉందని స్థానికులు చర్చించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చూస్తున్నామని పేర్కొన్నారు. అధికారం ఎవరికొచ్చినా పట్టణాభివృద్ధిలో కూడా సమిష్టి కృషి చేయాలని కోరుతున్నారు.

–ప్రభాతవార్త, మేడ్చల్

# పురమాయిస్తూ.. ప్రచార హోరు

## గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు అధినేతల దిశా నిర్దేశం






**ఆమనగల్లు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** పోలింగ్ సమయం దగ్గర పడడంతో ఆమనగల్లు మున్సిపాల్టీలో ఎవ్వరికి వారు వ్యూహ ప్రతి వ్యూహాలతో ఎన్నికల ప్రచారంలో దూసుకెళుతున్నారు. ప్రజలను ఆకర్షించేందుకు అభ్యర్థులందరూ భారీ ర్యాలీలు, మైకులు, డిజే సౌండ్ లలో ప్రత్యేక పాటలతో ప్రచారాలను తమదైన శైలిలో రక్తికట్టిస్తున్నారు.

గత రెండు రోజుల నుండి కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌లు ఆకాశమే హద్దుగా ప్రచారాన్ని జోరుగా నిర్వహిస్తున్నాయి. పురపాలకసంఘంపై గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తున్నారు. కాంగ్రెస్ తంపున ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, బిజేపి జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి, బిఆర్ఎస్ పార్టీ తరపున మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్‌యాదవ్‌లు తమ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుత ఎన్నికలు కుల సమీకరణలు, ధనం బలం ఉంటుందని ఎవ్వరికి వారే అంచనాలు వేసు కుంటున్నారు.

**ఫలితాలపై ఊహాగానాలు**

ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలపై అంచనాలు వేసుకుంటూ చర్చలు సాగుతున్నాయి. తెల్లవారకముందే అభ్యర్థులు ప్రచారంలో మునిగితేలుతున్నారు. ఓటరన్న ఇంకాస్త తెలివి ప్రదర్శిస్తూ అందరికి అభయహస్తం అందించడంతో అందరూ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్నారు. అలాగే వలస ఓటర్లను కూడా వదలకుండా వారిని ప్రసన్నం చేసుకునేందుకు ప్రత్యేక ప్రణాళికలతో వారి ముందు వాలిపోతున్నారు. వారు ఉన్న స్థానాలలో ప్రత్యేక ప్రచార విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఓట్ల గణాంకాలు అంచనాలు వేసుకుంటూ ప్రస్తుతం మూడు ప్రధాన పార్టీలు ధీమాతో ముందుకుసాగుతున్నాయి. ఏది ఏమైన ఓటరన్నను ప్రసన్నం చేసుకునేందుకు విందులు ఎర వేస్తూ తమవైపు తిప్పుకునేందుకు అభ్యర్థులు ప్రయత్నిస్తున్నారు.

ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. నామినేషన్ విత్‌డ్రా తరువాత ఎన్నికల ముఖ చిత్రం పూర్తిగా మారిపోయింది. కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు నువ్వా నేనా అన్నట్లు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని 15వార్డులను కైవసం చేసుకుని స్పష్టమైన మెజార్టీతో అందలం ఎక్కాలని మూడు పార్టీలు రాజకీయ చాతుర్యతతో పావులు కదుపుతున్నాయి. ప్రచారం జోరుతో వాడవాడలో ఎన్నికల వేడి మరింత రాజుకుంది.

- ఆమనగల్లులో భారీ ర్యాలీలు, డిజే సౌండ్‌ల సందడి
- వ్యూహ ప్రతివ్యూహాలతో దూసుకెళుతున్న మూడు పార్టీలు
- ఖాతా నుంచి జారకుండా బిజెపి అప్రమత్తం
- రూ.100 కోట్ల అభివృద్ధి నినాదంతో కాంగ్రెస్
- క్షేత్రస్థాయిలో పునాదులపై గులాబీ ఆశలు

**వరాల జల్లు కురిపిస్తున్న కాంగ్రెస్**

ఎలాగైన ఆమనగల్లు మున్సిపాలిటీని కైవసం చేసుకోవాలని అధికార కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది. అధికార పార్టీని గెలిపిస్తే ప్రభుత్వ సహకారంతో ప్రజలు కోరుకునే విధంగా ఆమనగల్లు అభివృద్ధికి నోచుకుంటుందని వివరిస్తూ ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే ప్రజల చిరకాల కోరికలైన డివిజన్ కార్యాలయాలతో మున్సిపాలిటీ అభివృద్ధికి 100 కోట్ల నిధులతో అభివృద్ధి చేస్తామన్న ఎన్నికల ప్రధాన హామిని అస్త్రంగా చేసుకుని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆమనగల్లు వెనుకబాటుతనానికి గత ప్రభుత్వాలు, పాలకులే కారణమని బిజెపి, బిఆర్ఎస్‌పై విమర్శలు సంధిస్తున్నారు.

**కమలం కంచుకోట పదిలమేనా?**

కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు పట్టణం బిజెపికి ప్రధాన బలం. ఆపార్టీ నియోజకవర్గ అధినేత తల్లోజు ఆచారి సొంత ఇలాక కావడంతో ఆయనకు మంచి పట్టు ఉంది. మున్సిపాలిటీకి జరిగిన మొదటి ఎన్నికల్లో పట్టణ ప్రజలు బిజెపిని అందలం ఎక్కించారు. ఈసారి కూడా అదే అభిమానంతో మున్సి పాలిటిని కైవసం చేసుకోవాలని, ఆమనగల్లు అభివృద్ధి బిజేపితోనే సాధ్యమని, కేంద్ర ప్రభుత్వ సహకారం వంటి నినాదంతో ఎన్నికల బరిలో దిగుతోంది.

**అభ్యర్థుల ఎంపిక నుంచే బిఆర్ఎస్ జాగ్రత్తలు**

ఆమనగల్లు మున్సిపాలిటిని కైవసం చేసుకోవాలని బిఆర్ఎస్ నేతలు కూడా విశ్వప్రయత్నం చేస్తున్నారు. ఆపార్టీ ఇంచార్జి గుర్కా జైపాల్‌యాదవ్ అభ్యర్థుల ఎంపిక నుండి ప్రచారం వరకు రాజకీయ చాతుర్యత ప్రదర్శిస్తూ ఎన్నికలలో ఢీ అంటున్నారు. ఎంపిక చేసిన పలువురు అభ్యర్థులు ప్రత్యర్థులకు గట్టిపోటి ఇస్తున్నట్లు అంచనాలు వేస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉండడం ఆపార్టీ ప్లస్‌పాయింట్‌గా భావిస్తోంది. అలాగే ఎన్నికల వేళ పలువురు ప్రముఖులను పార్టీలో చేర్చుకోవడం కలిసివచ్చిందని కార్యకర్తలు చర్చించుకుంటున్నారు.



# సిఎం రాక రేపే



సిఎం సభ ఏర్పాట్ల మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఎస్‌పి

**పరిగి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా, పరిగి నియోజకవర్గంలో ఈనెల 7 వతేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యే బహిరంగ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు కొనసాగుతున్నాయి..పరిగి నారాయణపూర్ గ్రామం శివారులో నిర్వహించనున్న బహిరంగ సభా భద్రతా ఏర్పాట్లపై గురువారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా సభా ప్రాంగణాన్ని సందర్శించి , పోలీస్ అధికారులతో క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు...ఈ సందర్భంగా ఎస్పీ స్నేహ మెహ్రా సభా ప్రాంగణాన్ని, పరిసర ప్రాంతాలను విస్తృతంగా పరిశీలించారు. ప్రముఖులు కూర్చునే డిరింగ్ భద్రతా ప్రాంతం, ప్రజలు కూర్చునే విభాగాలు, ప్రవేశ-నిష్క్రమణ మార్గాలు, అత్యవసర వాహనాల రాకపోకల మార్గాలను ఎస్పీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు.... హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల్లో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.. అనంతరం సభకు హాజరయ్యే జనాలను దృష్టిలో ఉంచుకుని వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ మళ్లింపు , పాదచారుల సౌకర్యాలు, అవసరమైన చోట బారికేడ్లను ఏర్పాటు చేయాలని, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు క్విక్ రెస్పాన్స్ టీమ్స్, అంబులెన్సులు, ఫైర్ సర్వీస్ సిబ్బంది అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పీ సూచించారు.. పటిష్ట బందోబస్తు ఏర్పాటుపై స్థానిక పోలీస్ అధికారులు, ఇతర విభాగాలతో జిల్లా ఎస్పి సమీక్ష నిర్వహించారు... శాంతిభద్రతల పరిరక్షణ, గుంపుల నియంత్రణ వంటి అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రతి అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో కలసి పని చేయాలని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా, విజయవంతంగా ముగిసేలా పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ రాములు నాయక్, పరిగి డీఎస్పీ శ్రీనివాస్, తాండూర్ డీఎస్పీ నర్సింగ్ యాదయ్య, డిసిఆర్బి డీఎస్పీ జానయ్య, డీటీసీ డీఎస్పీ శ్రీనివాసులు, ఏ.ఆర్ డీఎస్పీ వీరేష్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు,

మిగతా 2లో

- నారాయణపూర్ శివారులో బహిరంగ సభ
- హెలిప్యాడ్, వేదిక, భారీ కేడ్ల ఏర్పాట్లు
- వెహికిల్ పార్కింగ్‌కు అనువైన స్థలం ఎంపికకు అధికారులు బిజీ
- ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు

## న్యాయవాది హత్య కేసులో నలుగురు అరెస్ట్?

**చేవెళ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** చేవెళ్ల న్యాయవాది స్వప్న హత్య కేసులో పోలీసుల దర్యాప్తు ముమ్మరంగా సాగుతోంది. ఆస్తి తగాదాల నేపథ్యంలో ఆమెను అన్నే కిరాకతంగా హతమార్చిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో మృతురాలి అన్నతోపాటు మరో ముగ్గురు నిందితులు ఉన్నట్లు గుర్తించామని డిసిపి యోగేష్ గౌతమ్ తెలిపారు. గతంలో స్వప్న స్కూటీకి ట్రాక్టర్‌తో ఢీ కొట్టి హత్యాయత్నానికి ప్రయత్నించిన వ్యక్తులే ఈ హత్యకు పాల్పడ్డారని విచారణలో తేలిందన్నారు. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కేసుకు సంబంధించి పూర్తి వివరాలు రాబడుతున్నామన్నారు. ఇంకెవరైనా బాధ్యులు ఉంటే వారిని కూడా అదుపులోకి తీసుకుంటామని తెలిపారు. చాలాకాలంగా అన్నా చెల్లెల మధ్య భూవివాదాలు ఉన్నందుకే ఈ హత్య జరిగిందని తెలిపారు. ఈ హత్యకు వాడిన ఇనోవా కారు ఒక స్కూటీ నలుగురి ఫోన్లో సికిల్ స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

## సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలపై నిఘా

### ఎస్‌పి స్నేహ మెహ్రా

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణను దృష్టిలో ఉంచుకొని ఈనెల 1వ తేది నుంచి 28వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ప్రకటించారు. ప్రజా జీవనానికి ఎటువంటి అటంకం కలగకుండా, అవాంఛనీయ సంఘనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు అమె వెల్లడించారు. ఈ చట్టం అమల్లో ఉన్న సమయంలో జిల్లా పరిధిలో పోలీసు అధికారుల మందస్తు అనుమతి లేకుండా ఎటువంటి ధర్నాలు, రాస్తారోకోలు, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు లేదా ప్రజలు గుంపులుగా చేరే కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేదమని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పండుగలు లేదా రాజకీయ సభల పేరుతో నిర్వహించే ఏ కార్యక్రమమైనా సరే, నిర్వహకులు కనీసం వారం రోజుల ముందుగా సంభందిత పోలీసు అధికారులకు దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు. అనుమతి పొందిన వారు కూడా నిర్దేశించిన నిబంధనలను అతిక్రమించకూడదని, ధ్వని కాలుష్యం కలిగించేలా లౌడ్ స్పీకర్లను పరిమితికి మించి వాడకూడదని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలిగించేలా

మిగతా 2లో

## పోస్టల్ ఓటింగ్‌కు ప్రత్యేక కేంద్రాలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల విధి నిర్వాహణలో పాల్గొనే ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ వినియోగం కోసం మేడ్చల్ జిల్లాలోని మూడు మున్సిపల్ కార్యాలయాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు మేడ్చల్ జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఝాన్సీరాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ జిల్లాలోని ఎల్లంపేట్, అలియాబాద్, మూడుచింతలపల్లి మున్సిపల్ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకోవటానికి జిల్లా కలెక్టర్ ఈ నెల 7వ తేదీన వారికి స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయటానికి అనుమతి ఇచ్చినట్లు వివరించారు. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన సౌకర్య కేంద్రం ఫెసిలికేషన్ సెంటర్‌ను మున్సిపల్

మిగతా 2లో



ప్రచారంలో మాట్లాడుతున్న ఎంపి ఈటల

## ప్రజా సేవకులుగా పనిచేస్తారు

### బిజెపి అభ్యర్థులను గెలిపించండి : ఈటల

**శామీర్‌పేట, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే వార్డుల అభివృద్ధితో పాటు ప్రజలకు సేవకులుగా పనిచేస్తారని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల తీరును ఆయన ఎండగట్టారు. గురువారం మూడుచింతలపల్లి మున్సిపాలిటీలోని 24వార్డులలో (14 గ్రామాల్లో) బిజెపి కౌన్సిలర్ అభ్యర్థుల గెలుపు కోసం ఎంపి ఈటల రాజేందర్ కార్నర్ మీటింగ్‌లు సుడిగాలి పర్యటన చేసి నిర్వహించారు. ఈ సందర్భంగ ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల తీరుపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలపై ఆ పార్టీ నాయకులను నిలదీయాలని అన్నారు. డబ్బును నమ్ముకున్న వారు కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల వైపు ఉంటారని, ప్రజలను సేవలను నమ్ముకున్న వారు బిజెపి వైపున ఉంటారని అన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి నాచేతిలో ఏమి లేదని అంటున్నారని ఎద్దేవా చేశారు.

మిగతా 2లో



షాద్‌నగర్ పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

## విఘాతం కలిగిస్తే వదలం

### డిసిపి సిహెచ్ శిరీష

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా ఓటు వేయాలని ఎవరికీ భయపడాల్సిన పరిస్థితి లేదని ప్రజలకు పోలీస్ శాఖ అండగా నిలబడుతుందని షాద్ నగర్ డిసిపి సిహెచ్ శిరీష అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో డిసిపి శిరీష ఆధ్వర్యంలో పట్టణ ముఖ్య ప్రాంతాలలో సుమారు రెండు వందల మంది పోలీసు సిబ్బంది ఫ్లాగ్ మార్చ్ ను నిర్వహించారు. ఫరూక్ నగర్, షాద్ నగర్ పట్టణ ముఖ్య ప్రాంతాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి శిరీష మాట్లాడుతూ ప్రజల భద్రత కోసమే పోలీసు పని చేస్తుందని, ప్రజల్లో నమ్మకాన్ని కలిగించేందుకు పట్టణంలోని వీధుల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని, ప్రజల సేవకే పోలీసు సిబ్బంది ఉన్నదని, పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు నిర్వహిస్తామని, శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే వదిలి పెట్టమని, ప్రతి ఒక్కరు మున్సిపల్ ఎన్నికలలో నిర్భయంగా తమ ఓటు వినియోగించుకోవాలని పట్టణ ప్రజలకు సూచించారు. ఏసిపి లక్ష్మీనారాయణ, సీఐలు విజయకుమార్, చంద్ర శేఖర్, నర్సయ్య పాల్గొన్నారు.

## మేం తప్పు చేస్తే చెప్పండి.. సరిదిద్దుకుంటాం

### ప్రచారంలో ప్రజాభిప్రాయం తీసుకున్న ఎమ్మెల్యే

**షాద్‌నగర్,ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** పట్టణంలోని ఆరవ వార్డులో అభ్యర్థి రాజు నాయక్ తరఫున ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఇంటింటి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లు, ముఖ్యంగా మహిళా ఓటర్లు ఎమ్మెల్యే తమ వార్డులో చేసిన పనులను ప్రస్తావిస్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చెప్పిన దానికన్నా ఎక్కువే పనులు చేశారంటూ ప్రశంసించడం విశేషం. అమ్మ నా పనితీరు మీకు నచ్చిందా? మా పార్టీ కార్యకర్తలు మీకు కలుస్తున్నారా? సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తున్నారా? మేం ఏదైనా తప్పు చేస్తే నిరంతరంగా మా మొహం ముందు చెప్పిన పర్వాలేదు సరిదిద్దుకుంటాం.. అంటూ ఎమ్మెల్యే ఓటర్ల వద్ద వినమ్ర పూర్వకంగా అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాటలను మెచ్చిన ఓటర్లు ఇప్పటివరకు అడిగినవన్నీ చేశారు రోడ్లు ఇస్తున్నారు ఇంకా ఏమైనా సమస్యలు ఉన్న పరిష్కారం చేస్తున్నారు



ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే శంకర్

మిగతా 2లో



పచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

## పదేళ్ల కాలంలో ప్రతి వార్డును పట్టించుకున్నాం

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్..

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** బీఆర్ఎస్ అధికారంలో పదేళ్ల కాలంలో ప్రతి వార్డును పట్టించుకున్నాం.. పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.. బీఆర్ఎస్ కు ఓటు ఇవ్వండి.. పనిచేసే నాయకుడు ఒగ్గు కిషోర్ సతీమణి జయలక్ష్మిని గెలిపించండి.. అని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఓటర్లను కోరారు. పట్టణంలోని 16వ వార్డులో గురువారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. క్రిస్టియన్ కాలనీలో ప్రతి ఇల్లు తిరుగుతు ఈ సందర్భంగా మాట్లాడుతూ 9 ఏండ్ల బీఆర్ఎస్ పాలనలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో సంపూర్ణ అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపాలిటీలో చేపట్టామని వివరించారు. రూ.67.75 కోట్లతో పాత జాతీయ రహదారి విస్తరణ, 20.89 కోట్లతో వంద పడకల ఆసుపత్రి, 95 కోట్లతో చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి నిర్మాణం, 30 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు, 1700 డబల్ బెడ్ రూంలో ఇండ్ల నిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా 11500 ఇండ్లకు నల్లా కలెక్షన్లు, 8 నీటి ట్యాంకుల నిర్మాణాలు చేపట్టడం జరిగిందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 12 కోట్లు, ఆడిటోరియం నిర్మాణానికి ఐదు కోట్లు, మక్తమాదారం, పరికి రోడ్డు పునరుద్ధరణ, నాగులపల్లి రోడ్డులో కోటి రూపాయలతో వైకుంఠ గ్రామం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేపట్టామన్నారు 33.77 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం, 2.7 కోట్లతో మెయిన్ రోడ్డు విస్తరణ, ప్రతి వార్డులో అంతర్గత కాలువలు నిర్మాణం వంటి కార్యక్రమాలతో అభివృద్ధి పథంలో మున్సిపాలిటీని ముందుకు తీసుకువెళ్లామన్నారు. ఒగ్గుకిషోర్ సతీమణికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. జయలక్ష్మి ఒగ్గు కిషోర్ బీఆర్ఎస్ ప్రగతితోనే ఈ ఎన్నికల్లో ఘనవిజయం సాధిస్తామని మాజీ కోఆప్షన్ సభ్యుడు, యువనేత ఒగ్గు కిషోర్ అన్నారు. ఇంకేంటి ప్రచారంలో భాగంగా అభ్యర్థిని జయలక్ష్మి ఒగ్గు కిషోర్ మాట్లాడుతూ.. వార్డులో

మిగతా 2లో

## రైలు నుంచి పడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడి ఒగుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఘట్‌కేసర్-చర్లపల్లి రైల్వేస్టేషన్ల మధ్య కె ఎం.నెం: 209/1 వద్ద రైలు పట్టాలపై పురుషుని మృత దేహంపడి ఉందని సమాచారం రావడంతో సికింద్రాబాద్ జీఆర్‌పి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు.

మృతుడు 25 నుంచి 30 సంవత్సరాల వయ స్సు కల్గిఉంటాడని, లేతగులాబి రంగు ఫుల్ హాండ్స్ చొక్కా, నలుపు రంగు ప్యాంట్ దరించి ఉన్నాడని తెలిపారు. మృతుడి ఎడమ చేతిపై ముఖేష్ అనే పేరుగల పచ్చబొట్టు ఉందని ఈమేరకు శవాన్ని పోస్టుమార్టమ్ నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నామని, మృతునికి సంబంధించి ఏదైనా సమాచారం తెలిస్తే రైల్వేఇన్‌స్పెక్టర్ సెల్ 8712658581కు సంప్రదించాలని జీఆర్‌పి పోలీసులు సూచించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** విద్యుత్ సరఫరా మెరుగు పరిచే పనులు, కరెంట్ తీగల కింద చెట్లకొమ్మలు తొలగిస్తున్న కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గుతుందని ఘట్‌కేసర్ విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్ తెలిపారు. 11 కెవి చందుపట్లగూడ ఫీడర్ పరిధిలోని ఎదులాబాద్, చందుపట్లగూడ, పోతరాజుగూడలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు, 11 కెవి ఎదులాబాద్ ఎజిఎల్ ఫీడర్ పరిధిలోని ఎదులాబాద్, చందుపట్లగూడ, పోతరాజుగూడ వ్యవసాయ కనెక్షన్లకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు, రైతులు గమనించి తమకు సహకరించాలని ఏఈ సూచించారు.

## బాలాజీనగర్ భూములపై హక్కుదారులను తేల్చండి

-దేవాదాయశాఖ కమిషనర్‌కు స్థానికుల వినతి

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ బాలాజీనగర్ భూములలో ఇళ్లు నిర్మించి ఉంటున్నామని 2008 నుంచి రిజిస్ట్రేషన్ నిషేధించిన్నందున హక్కుదారులు ఎవరో తేల్చేందుకు ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేసి విచారణ జరపాలని స్థానిక కాలనీవాసులు గురువారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, దర్మాధాయశాఖ కమిషనర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఘట్‌కేసర్ సర్వేనంబర్లు 6, 7, 9, 10, 11, 12, 18, 45, 411, 465, 466, 472, 602, 603లలోని రెసిడెన్షియల్ ప్రాంత భూములలో చేసిన వెంచర్‌లో స్థలాలు కొనుగోలు చేసుకొని (రిజిస్ట్రేషన్లు) ఇండ్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నామని 2008లో మధ్యంతరంగా దేవాదాయశాఖ నుంచి ఈభూముల్లో రిజిస్ట్రేషన్లు నిలిపివేయాలంటూ లేఖ సంఖ్య 5163/2008 జారీ చేయడంతో స్థలాలు, ఇండ్లు రిజిస్ట్రేషన్ కావడం లేదని తెలిపారు. ఈభూములు అనుభవదారులుగా కుమ్మరి పెంటయ్య, కుమ్మరి బిక్షపతి, లింగయ్య, బాలయ్య, నర్సింహ్మా, కొమ్మిడి గోపాల్‌రెడ్డి, రాజకిషన్ సుగుదేవ్ మలాని, సోనాబాయి పేర్లు ఉన్నాయే గాని దేవాదాయ భూములని రెవెన్యూ రికార్డుల (చెస్లా, కాస్రా ఫహణీ)లో ఎక్కడ లేదని తెలిపారు. 1985-86 సంవత్సరం నుంచి అనుభవదారుల కాలమ్‌లో ఉన్న పట్టాదారుల పేర్లు తొలగించి దేవల్‌బాలాజీగా పేరు మార్పు చేసినట్లు స్పష్టంగా ఉందన్నారు. అప్పటి నుంచి 2008 వరకు భూములలో అధికారులు రిజిస్ట్రేషన్లు చేశారని అప్పటి నుంచి నిషేధించి లావాదేవీలు జరుగకుండా ఆపివేశారని తెలిపారు. ఈసర్వేనంబర్లలో చట్టబద్దంగా స్థలాలు కొనుగోలు చేసి ఇండ్లు నిర్మాణం చేసుకున్న వారికి నిజమైన హక్కుదారులు అవుతారని పేర్కొన్నారు. బాలాజీనగర్ భూములపై ఇండ్ల యూజమానులకు పూర్తి హక్కులు కల్పించేందుకు విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని స్థానికులు కమిషనర్‌ను కోరారు.

సోషల్ మీడియాలో

## తప్పుడు ప్రచారాలపై నిఘా

(మొదటి పేజీ తరువాయి)

ప్రవర్తించినా, ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలిగేలా రహదారులను దిగ్బంధించినా వారిపై కఠినమైన చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అమె తెలిపారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సప్, ఫేస్‌బుక్, ఎక్స్(ట్విట్టర్)వంటి వాటిలో తప్పుడు ప్రచారాలు చేసే వారిపై పోలీసు నిఘా ఉంటుందని, వారిపైన చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని ఎస్పీ హెచ్చరించారు. కుల, మతాల మధ్య చిచ్చుపెట్టే విధంగా పోస్టులు పెట్టినా లేదా రెచ్చగొట్టే వ్యాఖ్యలను షేర్ చేసినా ఐటీ యాక్ట్, 30 పోలీస్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లా ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సహకరించాలని, చట్టాన్ని గౌరవించి శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు.



మొండి గౌరెల్లి లో ఆందోళన వ్యక్తం చేస్తున్న రైతులు

## పరిశ్రమలకు భూములు ఇవ్వం : రైతులు

**యాచారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని మొండి గౌరెల్లి గ్రామంలో భూసేకరణకు వ్యతిరేకంగా గ్రామ సర్పంచ్ కోలన్ రమా దేవి మల్లా రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రాజకీయ పార్టీల అఖిల పక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీ నాయకులు సూచనలు సలహాలు తీసుకున్న తరువాత అన్ని రాజకీయ పార్టీల నాయకుల, గ్రామస్తులు ముందురా సర్పంచ్ కోలన్ రమాదేవి మల్లా రెడ్డి మాట్లాడుతూ..ఎకరాకు 60 లక్షలు, ఎకరానికి ఒక ప్లాట్, ఇంటికో ఉద్యోగం ఇస్తానే భూములు ఇస్తామని లేకుంటే ఇచ్చే ప్రసక్తే లేదని నోటిఫికేషన్ను వెంటనే రద్దు చేయాలనీ ఇదే విషయంపై రేపు గ్రామస్తులతో కలిసి తహసీల్దార్ అయ్యప్ప, ఆర్‌డివో అనంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, కలిసి వినతిపత్రం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడే కుమార్, మెంబెర్స్ మాజి ప్రజాప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్ధమనోహరం నియతి కూచిపూడి నాట్యవిన్యాసం

**రవీంద్రభారతి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** అక్షద స్కూల్ ఆఫ్ పెర్ఫామింగ్ ఆర్ట్స్, హైదరాబాద్ ఆధ్వర్యంలో భార తీయ విద్యాభవన్ ఆడిటోరియంలో ప్రముఖ నాట్యగురు వు నిహంత్రిరెడ్డి శిష్యురాలు నియతి నితిన్ కూచిపూడి రంగప్రవేశ నాట్యవిన్యాసం ముగ్ధమనోహరంగా సాగి హాజరైన అశేష ప్రేక్షకులను, కళాప్రియులను తన్మయుల్ని చేసింది. నియతి అద్భుత ఆంగికం, అభినయవాచకంతో అద్భుత హావభావాలను శృతి లయల విన్యాసంతో అభిన యించి రంగప్రవేశంలోనే తన ప్రతిభను చాటు కుంది. ప్రార్థనాగీతం అనంతరం కళాకారిణి నియతి ముందుగా తన ప్రదర్శనను సంప్రదాయ ప్రార్థనా నృత్యాంశం హం సధ్వనిరాగం ఆదితాళంలో పద్మభూషణ్ వెంపటి చినస త్యం నృత్యరూపకల్పన చేసిన గజవదనామేడువే గౌరీతన యాతో ప్రారంభించి, గురు నిహంత్రిరెడ్డి నృత్యదర్శక త్వంలో రూపొందిన రాగమాలిక ఆదితాళంలో కూర్చిన దుర్గాతరగం జయజయదుర్గే, సిద్ధేంద్రయోగి విరచిత భైరవిరాగం, మిశ్రిచాపు తాళంలో కూర్చిన భామాకలాపం ప్రవేశదరువు తదితర పలుఅంశాలను అత్యంత అద్భుతం నర్తించి మంత్రముగ్ధులను చేసింది. గురువు నిహంత్రిరెడ్డి, రేణుకాప్రసాద్‌లు నట్టువాంగం, శ్వేతప్రసాద్ గాత్రం, శ్రీ ధరాచార్య మృదంగం, అనిల్ వయోలిన్, శ్రీకాంత్ తబ ల, ఉమా వెంకటేశ్వర్లు వేణువుతో అద్భుత వాద్యసహకా రం అందించి ప్రదర్శనను మరింత రక్తికట్టించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన హైదరాబాద్ నగర మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, జి.వి. అన్నా రావు, ప్రభానటరాజ్, గురువు నిహంత్రిరెడ్డి, నియతి తల్లి దండ్రులు,అమ్మమ్మ, తాత, నాయనమ్మ తాత తదితరు లు నియతిని ఎంతగానో అభినందించి శుభాశీస్సులంద జేసి మున్ముందు గొప్ప నాట్యకళాకారిణిగా ఖ్యాతినార్జించాలని ఆకాంక్షించి గురువు నిహంత్రిరెడ్డిని ఘనంగా సత్కరించారు.



నియతి కూచిపూడి రంగప్రవేశంలో దృశ్యం

# సిఎం రాక రేపే

(మొదటి పేజీ తరువాయి)

పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ప్రతీక్ జైన్, నారాయణపూర్‌లో ఏర్పాటు చేస్తున్న సభా ప్రాంగణాన్ని పర్యవేక్షి ంచారు. క్షేత్రస్థాయిలో ఆ ప్రాంతాన్ని సందర్శించి, ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. హెలిప్యాడ్, వేదిక, భారీ కేడ్స్,వెహికిల్ పార్కింగ్, మొబైల్ టాయిలెట్స్ తదితర వాటి ఏర్పాట్లను శుక్రవారం రాత్రి వరకు పూర్తి చేయాలన్నారు. బహిరంగ సభకు వచ్చే ప్రజల వాహనాలను పార్కింగ్ చేసుకునేందుకు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని పోలీసు అధికారులకు సూచించారు. ముఖ్యమంత్రి భద్రతకు పకడ్బందీ బందోబస్తును ఏర్పాటు చేయాలని, సీ.ఎం పర్యటన నేపథ్యంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పని చేయాలని,ముందస్తుగానే ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవిన్యూ రాజేశ్వరి , డి ఎస్ పి శ్రీనివాస్,డీఆర్డీఓ శ్రీనివాస్, ఆర్ అండ్ బి శ్రీధర్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, తహసీల్దార్ వెంకటేశ్వరి, ఈవెంట్ మేనేజర్ ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సిఎం సభా ప్రాంగణంలో అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

# 18 ప్రిన్సిపుల్స్ ఫర్ సక్సెస్ ఇన్ ఎగ్జామ్స్

ప్రఖ్యాత వ్యక్తిత్వవికాస నిపుణుడు ఆకెళ్ల రాఘవేంద్ర

**నాంపల్లి, ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** ప్రముఖ పిల్లల వైద్యనిపుణుడు డా. జి.సురేంద్రబాబు వైద్యపరమైన కౌన్సిలింగ్‌తోపాటు విద్యార్థుల అభ్యున్నతి కోసం వారి లక్ష్యసాధనకు అవసరమైన మార్గదర్శకాలను సూచిస్తూ 18 ప్రిన్సిపుల్స్ ఫర్ సక్సెస్ ఇన్ ఎగ్జామ్స్ పేరుతో రచించిన పుస్తకం విద్యార్థులకు బహుముఖీన మార్గదర్శిగా ఉపయుక్తమౌతుందని ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణుడు ఆకెళ్ళ రాఘవేంద్ర అన్నారు. నాంపల్లిలోని సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయంలో రాత్రి జరిగిన సభలో రాఘవేంద్ర ముఖ్యఅతిథిగా పాల్గొని విశిష్ట అతిథులు డా. ఏనుగు నరసింహారెడ్డి, రచయిత జి.సురేంద్రబాబు తదితరులతో కలిసి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. నేటితరం విద్యార్థుల్లో విపరీతమైన ఒత్తిడి, చదువులో వెనకబాటు, జీవితంలో ఖచ్చితనమైన లక్ష్యంలేకపోవడం వంటి మనోవైకల్యాలను గుర్తించి పరిష్కరించుకునే ప్రయత్నాలకు మార్గదర్శకం అవుతుందని అభిప్రాయపడ్డారు. అలాగే స్మార్ట్ స్టడీ టెక్నిక్స్, మెంటల్ బ్యాలెన్సింగ్, టైమ్‌టేబుల్ రూపకల్పన, పరీక్షల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, జ్ఞాపకశక్తిని పెంచుకునే ఆధునిక చిట్కాలు, అధ్యయన పద్ధతుల్లో సాంకేతిక వినియోగం, భవిష్యత్తు ప్రణాళిక, ఆరోగ్య రక్షణకు ఆహారపు అలవాట్లతోపాటు వారిని గైడ్‌చేయడంలో తల్లిదండ్రులకు మెళకువలు తెలుపుతుందని ఆకెళ్ల రాఘవేంద్ర అన్నారు. ఏనుగు నరసింహారెడ్డి మాట్లాడుతూ నేటి సాంకేతికయుగంలో మిషన్ల వాడకం పెరిగి పుస్తక వాడకం తగ్గిందని, తమ విజయానికి కారణమైన పుస్తక పఠనాన్ని గుర్తుచేసుకుంటూ 18 ప్రిన్సిపుల్స్ ఫర్ సక్సెస్ ఇన్ ఎగ్జామ్స్ పుస్తకం విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడుతుందదని స్పష్టం చేశారు.

## అధికారులతో చర్చించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా

...మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల.

**బేగంపేట ,పిభ్రవరి 5,ప్రభాతవార్త :** బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్‌లో ఫుట్‌ఫాత్ ఆక్రమణల తొలగింపును మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ గురువారం సాయంత్రం పరిశీలించారు.బేగంపేట శ్యాంలాల్ బిల్డింగ్ ఆర్‌బీఐ నివాసాల ముందు ఉన్న ఫుట్‌ఫాత్‌లపై ఏర్పాటు చేసిన డబ్బాలను అధికారులు గురువారం తొలగించారు.ఈ విషయాన్ని స్థానిక బిజెపి నాయకుడు యామగోని గంగాధర్ గౌడ్ ద్వారా తెల్సుకున్న ఎంపీ సాయంత్రం సంఘటనా స్థలాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గం ఇంచార్జి మాధవరం కాంతారావు,అసెంబ్లీ కన్వీనర్ శ్రీకరరావు,యామగోని గంగాధర్ గౌడ్‌లతో కల్సి పరిశీలించారు.ఈ సందర్భంగా స్థానికులను అడిగి సమస్య తెల్సుకున్నారు.అనంతరం ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ఈ సమస్యను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానంటూ వారికి వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

## బిఆర్ఎస్ విధానాలు నచ్చే ఆ పార్టీలో చేరా

బీజేపీ యువనాయకుడు కొంకల మణికంత

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** షాద్ నగర్ పట్టణంలోనీ యువతలో మంచి గుర్తింపు పొందిన బిజెఎ యువనాయకుడు కొంకల మణికంత బిఆర్ఎస్ పార్టీలో చేరారు. 9వ వార్డులో బి ఆర్ ఎస్ అభ్యర్థి చేగూరు వేణుగోపాల్ కు బాసటగా నిలుస్తూ ఆయన గెలుపు కోసం కృషి చేస్తానని చెప్పడంతో వార్డులో బలం మరింత పుంజుకుంది. ప్రజాసేవే లక్ష ్యంగా రాజకీయ ప్రయాణాన్ని కొనసాగిస్తు ఇప్పటివరకు బిజెఎ పార్టీలో చురుకుగా పనిచేసిన మణికంత ప్రజల అభిప్రాయాలు పట్టణ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) పార్టీలోకి చేరినట్లు తెలిపారు. బిఆర్ ఎస్ పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నానని ముఖ్యంగా యువతకు ఉపాధి, రైతులకు మేలు, పట్టణ అభివృద్ధి వంటి అంశాలపై బీఆర్ఎస్ విధానాలు తన ఆలోచనలకు అనుకూలంగా ఉన్నాయని తెలిపారు. యువతతో నేరుగా మమేకమై, సమస్యలపై పోరాడే నాయకుడిగా పేరు తెచ్చుకున్న మణికంత బీఆర్ఎస్‌లో చేరికతో 9 వార్డులో ఆ పార్టీ అభ్యర్థికి కలసి వచ్చే అంశం.



బిఆర్ఎస్ లో చేరిన మణికంఠల

## ప్రతి వార్డునూ పట్టించుకున్నాం

(మొదటి పేజీ తరువాయి)

ఎప్పుడు ఎవరికి ఏ అవసరం వచ్చినా నిరంతరం అందుబాటులో ఉండి పనులు చేయించడం జరిగిందన్నారు. అంజయ్య యాదవ్ ఎమ్మెల్యేగా ఉన్న పదేళ్లలో వార్డు ప్రగతి కోసం ఆయన సహకారంతో ఎన్నో పనులు చేపట్టామని వివరించారు. భవిష్యత్తులోనూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వార్డు ప్రగతికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. తన సతీమణి జయలక్ష్మి ్మని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. టిఆర్ఎస్ ప్రచారంలో స్థానిక నేత పాతూరి వెంకట్రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎమ్మెస్ నటరాజన్, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ ఈట గణేష్, ఆకుల శ్రీశైలం, యాదవా చారి, మాజీ ఎంపీటీసీ భీష్వరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వీ ప్రసాద్‌లో చెక్ రిపబ్లిక్ శిశువుకు పునర్జన్మ

- అరుదైన కంటి శస్త్రచికిత్స విజయవంతం

**జూబ్లీహిల్స్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్తః**

పుట్టుకతో రెండు కళ్లు కనిపించని పసివాడికి హైదరాబాద్ ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు వెలుగులు పంచా రు. చెక్ రిపబ్లిక్‌కు చెందిన మూడు నెలల బాలుడు ఇమాద్ అరుదైన కంటి సమస్య అయిన 'పీటర్స్ అనోమలీ' సమస్యతో బాధపడుతుండగా నగరంలోని ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలను ఆశ్రయించారు. వైద్యులు రెండు కళ్లకు నల్లగుడ్డు మార్పిడి శస్త్రచికిత్సను నిర్వహించారు. ఈ సమస్య కారణంగా కనుపాపలు పూర్తిగా తెల్లగా ఉండి, చూపు లేకుండా పోయింది. బాలుడి రెండు కళ్లను పరిశీ లించిన వైద్యులు రెండు కళ్లకు కార్నియల్ ట్రాన్స్‌ప్లాం టేషన్ (నల్ల గుడ్డు మార్పిడి శస్త్రచికిత్స) నిర్వహించారు. ఎడమ కన్ను మరింత క్లిష్టంగా ఉండటంతో అందులో గ్లకోమా(కంటి ఒత్తిడి) సమస్య ఉన్నట్లు గుర్తించారు. దీనిని అదుపు చేసేందుకు ట్రాన్స్‌స్కెరల్ సైక్లోఫోటోకో గ్యులేషన్ అనే పద్ధతిని, మందులను ఉపయోగించారు. శస్త్రచికిత్స అనంతరం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న శిశు వులో స్పష్టమైన మార్పు కనిపించింది. బాలుడు వస్తువు లను గుర్తుపట్టడం, చూపును స్థిరంగా ఉంచడం వంటి సానుకూల లక్షణాలు కనిపించాయన్నారు. ఈ సందర్భం గా ఎల్వీ ప్రసాద్ నేత్ర వైద్యశాలకు చెందిన పీడియాట్రిక్ కార్నియా నిపుణులు డాక్టర్ మురళీధర్ రామప్ప మాట్లా డుతూ పీటర్స్ అనోమలీ వంటి క్లిష్టమైన సమస్యల్లో ఫలి తాలను కచ్చితంగా చెప్పలేమన్నారు. సరైన సమయంలో శస్త్రచికిత్స చేయడం, నిరంతర పర్యవేక్షణ ద్వారా చూపు వచ్చే అవకాశాలు మెరుగుపరిచాయన్నారు. శిశువు ఎదు గుదలలో చూపు మెరుగుపడటానికి ఇది ఎంతో కీలకమైన సమయం అన్నారు. బాలుడి తల్లిదండ్రులు ఈ సందర్భం గా తమ ఆనందాన్ని పంచుకున్నారు. డాక్టర్ మురళీధర్ రామప్ప గత రెండు దశాబ్దాలుగా యాభైకి పైగా దేశాల నుంచి వచ్చిన ఇటువంటి క్లిష్టమైన కేసులకు విజయ వంతంగా చికిత్స చేశారు.



# బాలల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యం

: సంస్థ కార్యదర్శి నాగరాజు

**చార్మినార్,ఫిబ్రవరి 5 ప్రభాతవార్త :** బాలల హక్కుల పరిరక్షణే ప్రధాన లక్ష్యంగా అశ్రిత సంస్థ పని చేస్తున్నదని అశ్రిత సంస్థ కార్యదర్శి నాగరాజు అన్నారు.బాలలు మన దేశ సంపద-వారి సంరక్షణ,హక్కుల పరిరక్షణ మన అందరి బాధ్యత అనే నమ్మకంతో అసోసియేషన్ ఫర్ సోషల్ రిఫార్మేషన్ ఇంటిగ్రేషన్ అండ్ థాట్ ఆఫ్ హెల్త్ అవేర్‌నెస్ (అశ్రిత) సంస్థను 2008లో స్థాపించామని ఆయన తెలిపారు.పాతబస్తీ దూద్‌బౌలిలో ఆయన అశ్రిత సంస్థ ఉద్దేశ్యం,బాలల కోసం చేపట్టిన కార్యక్రమాలు గురించి వెల్లడించారు.2008లో అశ్రిత సంస్థనుస్థాపించి బాలల పరిరక్షణ కోసం అనేకకార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,సంస్థ హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తుందనిఆయన తెలిపారు.

తెలంగాణలోని హైదరాబాద్,రంగారెడ్డి,నల్గొండ జిల్లాలతో పాటు కర్ణాటకలోని చిత్ర దుర్గ జిల్లాలో ధీన పరిస్థితులలో ఉన్న పిల్లలను గుర్తించి వారి హక్కులు,సంక్షేమం,అభివృద్ధి కోసం గత రెండు దశాబ్దాలుగా ఈ సంస్థ నిరంతరం కృషి చేస్తుందని ఆయన తెలియజేశారు.

బాలురు,బాలికలకు సురక్షితమైన ఆశ్రయాన్ని కల్పించి,ఫోషకహారం అందించటంతో పాటు ఆరోగ్య సంరక్షణ,కౌన్సిలింగ్ ఇచ్చి అన్ని విధాల ఆదుకుంటున్నామని ఆయన తెలిపారు.2023 నుంచి యాక్సెస్ టు జస్టిస్ అనేజాతీయ స్థాయి నెట్వర్క్‌లో సభ్యులుగా చురుకైన పాత్ర పోషిస్తూ,సంస్థ తన చైల్డ్ ప్రొటెక్షన్ కార్యక్రమాలను మరింత విస్తరించటంతో పాటు బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ,అక్రమ రవాణా,పిల్లలపై దౌర్జన్యాలు వంటి సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి నిర్విరామంగా అశ్రిత సంస్థ బాలల పరిరక్షణ కోసం పని చేస్తున్నదని సంస్థ కార్యదర్శి నాగరాజు వెల్లడించారు.హైదరాబాద్‌లోని దూద్‌బౌలిలో హోమ్ ఫర్‌గర్ల్స్,సికింద్రాబాద్ నాలానగర్‌లో హోమ్ ఫర్ బాయిస్,హైదరాబాద్‌లో మరో హోమ్ ఫర్ బాలుర అశ్రిత సంస్థలను నిర్వహిస్తున్నామని సంస్థ కార్యదర్శి నాగరాజు తెలిపారు.ప్రభుత్వ విభాగాలు,చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు మరియు ఇతర భాగస్వాములతో కలిసి పని చేస్తూ ఎంతో మంది నిరుపేద బాల బాలికలకు సహాయాన్ని అందిస్తున్నదని ఆయన తెలియజేశారు.బాలల పరిరక్షణ కోసం కృషి చేస్తున్నందుకు జస్ట్ ఫర్ చిల్డ్రన్ అనే అంతర్జాతీయ సంస్థ రెండు సార్లు జాతీయ స్థాయిలో ఉత్తమ సంస్థగా అశ్రితను గుర్తించి అవార్డులను ప్రకటించారని,ఎన్‌టిఆర్ ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఎన్‌బిఓ అవార్డు, అందుకున్నామని ఆ సంస్థ కార్యదర్శి నాగరాజు వెల్లడించారు.



ప్రచారం నిర్వహిస్తున్న కొప్పునూరు ప్రవీణ్ కుమార్

## పని చూడండి దీవించి గెలిపించండి

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** అభివృద్ధి చేసే అవకాశం ఇవ్వండి.. ఇప్పటిదాకా ఎంతో చేశాం.. ఇకముందు చాలా చేస్తాం.. అని 7వ వార్డు అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ కుమార్ అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థిగా కౌన్సిలర్ పదవికి 7వ వార్డు నుంచి పోటీ పడుతున్న ప్రవీణ్ కుమార్ గురువారం వార్డులో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో రూ. ఐదు కోట్లతో 3,500 మీటర్ల రహదారులు నిర్మించామని వెల్లడించారు. అదేవిధంగా రూ. 50 లక్షలతో 800 మీటర్ల అంతర్గత కాలువ పనులు చేపడతామన్నారు.రూ. 35 లక్షలతో విద్యుత్ స్తంభాల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కాలనీలో రూ.కోటితో పార్కు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ఇవి మాత్రమే కాకుండా రూ. 1,500 మీటర్ల సిసి రోడ్లు, 18 మీటర్ల అంతర్గత కాలువల పనులు ప్రారంభించడం జరిగిందన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడతానని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.

## పోస్టల్ ఓటింగ్‌కు ప్రత్యేక కేంద్రాలు

(మొదటి పేజీ తరువాయి)

కార్యాలయంలో ఈ నెల 7, 8 తేదీలలో ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు పోస్టల్ ఓటు వినియోగించుకోవటానికి సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల విదుల్లో పాల్గొనే ఉద్యోగులు అందరు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు. అదే విధంగా పోటీలో ఉన్న అభ్యర్థుల ఎజెంట్లు కూమ మున్సిపల్ కార్యాలయంలో అందుబాటులో ఉండాలని మేడ్చల్ జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి ఝాన్సీరాణి సూచించారు.

## ప్రజాసేవకులుగా పనిచేస్తారు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ప్రజల్లో నమ్మకం పోయిందని ఆయన విమర్శించారు. బిజెపితోనే అభివృద్ధికి సాధ్యం అవుతుందని, కేంద్ర ప్రభుత్వం మున్సిపాల్టీలకు నిధులు ఇస్తుందని, అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపిని ఆదరిస్తున్నారని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎన్నికల ఇన్‌చార్జి,మాజీ మంత్రి కృష్ణయాదవ్, జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి, జిల్లా నాయకులు జి. శ్రీనివాస్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, కార్పొరేటర్లు, మూడుచింతలపల్లి మున్సిపల్ బిజెపి అభ్యర్థులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత జీనత్‌రెడ్డికి బిఆర్ఎస్ కండువా



బిఆర్ఎస్‌లో చేరిన జీనత్‌రెడ్డికి పార్టీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**మేడ్చల్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని శ్రీరంగవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని ఎదురు దెబ్బ తగిలింది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, గతంలో పార్టీ గెలుపునకు కీలకంగా పనిచేసిన జీనత్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడం శ్రీరంగవరం గ్రామంలో కాంగ్రెస్‌కు పెద్ద నష్టంగా మారింది. గురువారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో జీనత్‌రెడ్డి తన అనుచరులతో కలిసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ చేరిక ఎల్లంపేట మున్సిపాలిటీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్ పార్టీ నుంచి కీలక నేతగా ఉన్న ఆయన బీఆర్ఎస్‌లో చేరడం పార్టీ శ్రేణులను ఆశ్చర్యానికి గురి చేసింది. శ్రీరంగవరం రాజకీయాల్లో జీనత్‌రెడ్డి పేరు బలమైన నేతగా గుర్తింపు ఉంది. అదే గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి శైలజతో పాటు ఆమె భర్త విజయేందర్‌రెడ్డి సర్పంచ్‌గా గ్రామానికి సేవలందించారు. వారు టీడీపీతో పాటు బీఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరించిన క్రమంలో జీనత్‌రెడ్డి వారికి ప్రత్యక్ష ప్రత్యర్థి నేతగా కొనసాగారు. అయితే కొంత కాలం క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో విజయేందర్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికను జీనత్‌రెడ్డి బహిరంగంగానే వ్యతిరేకించినప్పటికీ ఆయన మాత్రం కాంగ్రెస్‌లో చేశారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారి జీనత్‌రెడ్డి తనకు కాంగ్రెస్‌లో గౌరవం దక్కడం లేదని భావిస్తూ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. స్థానికంగా తనకు ఉన్న అనుచర గణం సమాజిక మద్దతు ఉన్న జీనత్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం వల్ల ఎల్లంపేట మున్సిపల్ పరిధిలో, శ్రీరంగవరం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీకి లాభం చేకూరుతుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. దీంతో గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి కీలక రాజకీయ దెబ్బగా మారిందనే అభిప్రాయం వ్యక్తం అవుతున్నది. తద్వారా కాంగ్రెస్ పార్టీలో పట్టు సడలి బీఆర్ఎస్ పార్టీకి విజయావకాశాలు చేకూరి అవకాశాలు ఏర్పడనున్నాయి.

## మేం తప్పు చేస్తే చెప్పండి

(మొదటి పేజీ తరువాయి)

మీరు అడగాల్సిన అవసరం లేదు ఓట్లు మేమే వేస్తాం అంటూ ఎమ్మెల్యేకు చెబుతుండడంతో ఎమ్మెల్యే మిక్కిలి సంతోషించారు. అక్కడే ఉన్న మీడియాను పిలిచి ఓటర్లు ఏం చెబుతున్నారు వినండి అంటూ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అంకితభావంతో అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. ఆరవ వార్డుకు సంబంధించి సిసి రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం జరిగిందని వివరించారు. ఎన్నికల అనంతరం అందుబాటులో ఉన్న నిధులతో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఓటర్ల నుండి ఎదురవుతున్న స్పందన చూసి ఎమ్మెల్యే సైతం అవాక్కు అవుతున్నారు.

వార్డు ఇంచార్జులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, భార్గవ్ కుమార్ రెడ్డి, పినమోని శ్రీనివాస్, పుల్లారెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, సీతారాం, సర్పంచ్ బాబు నాయక్, ప్రజాసంఘాల నాయకులు జనార్ధన్, సిద్దార్థ, అర్జునప్ప, జంగారి రవి, జంగయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు .



రికార్డులు తనిఖీ చేస్తున్న డిఎంహెచ్ఓ

# విధుల్లో నిర్లక్ష్యం వహించొద్దు

**నాగసమందర్ పిహెచ్సిని తనిఖీలో డిఎంహెచ్ఓ స్వర్ణకుమారి**

**ధారూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ధారూర్ మండల పరిధిలోని నాగసమందర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ స్వర్ణకుమారి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగుల రికార్డులు, హాజరు పట్టికలు, మందుల నిల్వల ు ఆమె క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఆసుపత్రిలోని వార్డుల ు కలియతిరుగుతూ రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని, విధుల్లో ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భంగా ఆమె సిబ్బందికి స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ, రోగులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ విజయానంద రెడ్డికి పద్మశ్రీ అవార్డు రావడం పట్ల హర్షం

**అభినందించిన గోపాల్ రెడ్డి అర్చన దంపతులు**

**నందిగామ, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** వైద్య రంగంలో ఎంతోమంది నిరుపేదల జీవితాలకు వెలుగులు నింపిన అపోలో ఆసుపత్రి రేడియేషన్ అంకాలజిస్ట్ డాక్టర్



విజయానంద రెడ్డికి పద్మశ్రీ అవార్డు రావడం అభినందనీయమని ప్రముఖ ఆధ్యాత్మిక ,సామాజికవేత్త, నందిగామ మండల బిఆర్ఎస్ సీనియర్ నేత తాండ్ర గోపాల్ రెడ్డి అర్చనరెడ్డి దంపతులు అన్నారు. వైద్యరంగంలో సీనియర్ వైద్యులు విజయానంద రెడ్డి ప్రజలకు చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం శుభ సందర్భంగా వారు పూల బొకే ఇచ్చి అభినం దించారు. వైద్యరంగంలో విశిష్ట సేవలందించిన విజయానంద రెడ్డి పద్మశ్రీ అవార్డు రావడం మహబూబ్ నగర్ జిల్లాకు వన్నె తేవడమేనని, పలువురు రాజకీయ ప్రముఖులు, అధికారులు, నాయకులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## నేడు షాద్‌నగర్‌కు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ రాక

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, రంగారెడ్డి జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్



దామోదర రాజనర్సింహ రేపు రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ వస్తున్నారు. ఈ మేరకు గురువారం 14వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, కాంగ్రెస్ యువనేత అందెమోహన్ మీడియాకు తెలిపారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితర పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ఇన్చార్జిగా 14 వార్డులో పర్యటిస్తారని పేర్కొన్నారు. పట్టణ కాంగ్రెస్ ఆయా విభాగాల శ్రేణులు, కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున హాజరుకావాలని అందే మోహన్ పిలుపునిచ్చారు.

## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం

**రాజస్థాన్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి ప్రియాంక బాలన్**



**షాద్ నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 7వ వార్డు బిజెపి అభ్యర్థి చెవుల బాస్కర్ మద్దతుగా రాజస్థాన్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ మున్సిపల్ ఎన్నికల కో కన్వీనర్ ప్రియాంక బాలన్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిజెపికి ఓటు వేసి చెవుల బాస్కర్‌ను గెలిపించాలని 7వ వార్డు ఓటర్లను కోరడం జరిగింది.ప్రియాంక బాలన్ మాట్లాడుతూ.. అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తాం అని అన్నారు.గతంలో వివిధ పార్టీల వారికి అవకాశం ఇచ్చారు, ఒక్కసారి బిజెపికి అవకాశం ఇచ్చి అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది.మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వంద శాతం కేంద్రం నిదులే కాబట్టి ఇక్కడ బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ అయినప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సున్నా అని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ నరేంద్ర మోదీ గారి సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కమలం పువ్వు పై ఓటు వేసి బాస్కర్ ను భారీ మెజారిటీతో గెలిపించి 7 వ వార్డును అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి బాస్కర్ బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య దేపల్లి అశోక్ గౌడ్, అందాపురం నర్సింహా గౌడ్, అప్పోజు విజయ్ బాస్కర్, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప,మల్ చలం మురళి, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీ ్రకాంత్ రెడ్డి, సర్పంచ్ బోయ అశోక్, అత్తాపురం మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, రంగన్న గౌడ్, శ్యామ్ సుందర్ రెడ్డి, రమణ, అనిల్ కుమార్ గౌడ్, కుడుముల బాల్ రాజ్, పడకంటి శ్రీశైలం, నర్సింహా, దినేష్ రెడ్డి, ఉదయ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించాలి

**సర్పంచ్ చంద్రభూపాల్ రావు**

**కుల్కచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలు గుర్తించి పరిష్కరించాలని సర్పంచ్ చంద్రభూపాల్ రావు పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ గ్రామంలో విద్యుత్ అధికారులతో కలిసి పర్యటించారు.గ్రామస్తులను అడిగి విద్యుత్ సమస్యలు తెలుసుకున్నారు.పలువీధుల్లో , ఇండ్లపై ఇబ్బందికరంగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేస్తున్నట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఎఈ నాగరాజు మాట్లాడుతూ..గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ సమస్యల



విద్యుత్ సమస్యలను పరిశీలిస్తున్న సర్పంచ్ మరియు అధికారులు

పరిష్కారినికి నిరంతం కృషి చేస్తామని రైతులకు విద్యుత్ పరంగా ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. ఎక్కడైన విద్యుత్ సమస్యలు ఏర్పడితే వెంటనే సంబంధిత లైన్‌మెన్స్‌కు, హెల్పర్లకు ,విద్యుత్ సిబ్బందికిసమాచారం అందించాలని, రైతులు ఎవరికి వారు సొంత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు.ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరుణ భీమయ్య,వార్డు సభ్యులు మరియు సినియర్ నాయకులు భాస్కర్,విద్యుత్ సిబ్బంది యుసుబ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరిన గిరిజనుల ఏళ్లనాటి కల

**సిడితండాలో రేషన్ దుకాణం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,**

**నందిగామ, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** అభివృద్ధి సంక్షేమ పథకాల స్ఫూర్తి ప్రదాత సిఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో జనం జై కొడుతున్నారని షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. గురువారం నందిగామ మండలం సిడితండా పాత గ్రామపంచాయతీ భవనంలో సర్పంచ్ గబ్రుచౌహాన్ ఆధ్వర్యంలో రేషన్ దుకాణాన్ని వ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ సంద ర్భంగా సర్పంచ్ గబ్రు చౌహాన్ మాట్లాడుతూ గతంలో అటు నందిగామ ఇటు రంగాపూర్ రేషన్ కోసం వెళ్తూ ఇబ్బందులు పడే వారని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చొరవతో అందరికీ అందు బాటులో రేషన్ దుకాణం ఏర్పాటు కావడం గర్వకారణం అన్నారు. సిడితండా తో పాటు తాటిగడ్డ తండా, ధన్సింగ్ తండా, వంపు తండా, అయ్యప్ప కాలనీ, నాట్కో క్వాటర్స్ రేషన్ వినియోగ దారులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రేషన్ దుకాణం మంజూరు చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి సర్పంచ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంటా మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపిపిఎం శివ శంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు,మాజీ వైస్ ఎంపీపీ ఎం మంజుల తులసిరామ్, ఉప సర్పంచ్ ముడావత్



సిడి తండాలో రేషన్ దుకాణం బియ్యం పంపిణీ జేస్తున్న మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తదితరులు.

రవీందర్, నాయకులు కిషన్ నాయక్, తులసిరామ్, ల్చిబియా, చందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు పాత్లావత్ శ్రీను నాయక్, పంచాయతీ కార్యదర్శి రవీందర్, వార్డ్ సభ్యులు జటావత్ రాజేష్, జటావత్ మాధవి లక్ష్మణ్ నాయక్, పాత్లావత్ బుజ్జి,ముడావత్ శాంతి, మెగావత్ నరేష్, మెగావత్ పత్తి, నాయకులు జటావత్ విజయ్ నాయక్, మాజీ ఎంపిటిసి దేపల్లె కుమార్ గౌడ్, పాత్లావత్ శ్రీను,పాత్లావత్ శంకర్ నాయక్, పాత్లావత్ రాములునాయక్, ఆకుల జ్ఞానేశ్వర్, జింకల జంగయ్య యాదవ్, తోట మహేందర్, రాధాకృష్ణ, కారోబార్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దోమ తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**దోమ,పిబ్రవరి 5, ప్రభాతవార్త:** దోమ మండల కేంద్రములోని తహసిల్దార్ కార్యాలయాన్ని గురువారం నాడు వికారాబాద్‌జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.కార్యాలయమునకు సాయంత్రంవేళ కలెక్టర్ రావడంతో అధికారులు అప్రమత్తం అయ్యారు.కార్యాలయములోకి వచ్చి అన్నిగదులను పరిశీలించారు.ముఖ్యంగా రికార్డు గదిని క్షుణ్ణంగా చూసి పహాణీలను పరిశీలించారు.కార్యాలయ ఆవరణలనుపరిశీలించి అధికారుల పనితీరుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.కార్యాలయమునకు వచ్చిన ప్రజలసమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వరీ,ఆర్‌డిఓ వాసుచంద్ర,తహాల్దార్ గోవిందమ్మ,డిప్యూటి తహాసిల్దార్ నర్సిములు పాల్గొన్నారు.



రికార్డు గదిని తనిఖీ చేస్తున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

# న్యాయవాది హత్యోదంతం.. అత్యంత దారుణం..

**షాద్‌నగర్‌లో న్యాయవాదుల విధుల బహిష్కరణ..అడ్వకేట్ ప్రొటెక్ట్ యాక్ట్ తేవాలి : న్యాయవాదుల డిమాండ్.. షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు వినతిపత్రం**

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలం కేతిరెడ్డిపల్లి గ్రామంలో మహిళా న్యాయవాదిని అతి దారుణంగా హతమార్చడం హేయనీయమని షాద్ నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి గుండుబాయి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కోర్టు ఆవరణలో హత్యకు గురైన న్యాయవాది స్వప్న చిత్రపటానికి న్యాయవాదులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆమె కుటుంబానికి ఆ దైవం మనోధైర్యం ఇవ్వాలని ఆకాంక్షి ంచారు. అనంతరం వారు మాట్లాడుతూ న్యాయవాదులపై జరుగుతున్న హత్యలు దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వాలు న్యాయవాదులకు ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. అనంతరం కోర్టు ప్రధాన ద్వారం వద్ద న్యాయవాదులు నిరసన తెలిపారు. అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ తేవాలంటూ నినాదాలు చేశారు. అనంతరం న్యాయవాదులంతా కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ కోరుతూ వినతిపత్రం అందించారు.

**సమస్యను అసెంబ్లీలో చర్చిస్తా.. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

ప్రతినిత్యం దగాపడ్డ సామాన్యులకు న్యాయాన్ని అందించేందుకు కృషి చేసే న్యాయవాదులను హత్య చేయడం అత్యంత హేయనీయమని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. న్యాయవాదుల విన్నపం నూటికి నూరుపాళ్ళు సరైనదని, దీనిపై అసెంబ్లీ సెషన్ లో మాట్లాడి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తానని పేర్కొన్నారు. అనంతరం న్యాయవాదులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ కు



షాద్ నగర్ లో విధులను బహిష్కరించిన న్యాయవాదులు

# కాంగ్రెస్ మాత్రమే అభివృద్ధిని అందించగలదు

**కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

**షాద్ నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపల్ 28వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కాటం భాగ్యలక్ష్మి ్మ గెలుపే లక్ష ్యంగా జోరుగా ఎన్నికల ప్రచారం. ఈ సందర్భంగా వార్డు వ్యాప్తంగా ఇంటింటి ప్రచారాన్ని కొనసాగించారు.వార్డులోని వివిధ కాలనీల్లో పర్యటించి ప్రజలతో మమేకమై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షానే నిలుస్తుందని, ప్రజల విశ్వాసమే తమకు అసలైన బలమని వారు స్పష్టం చేశారు. 28వ వార్డు సమగ్ర అభివృద్ధే తమ ప్రధాన లక్ష ్యమని తెలిపారు.ఈ సందర్భంగా తాగునీటి సమస్య, డ్రైనేజ్, రోడ్ల అభివృద్ధి, పారిశుధ్యం, పేదల సంక్షేమం వంటి మౌలిక అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు. కాలనీ వాసులు ఎదుర్కొంటున్న సమస్యలకు ప్రాధాన్యత ఇస్తూ దశలవారీగా పరిష్కారాలు చూపుతామన పేర్కొన్నారు. ఈ ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అలీం సఖిబ్,



ప్రచారంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి

కబీర్ అహ్మద్, జాఫర్ ఖాన్, దేవయ్య, కత్తి చంద్రశేఖర్ అప్ప, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన సూయమ్మ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రజిత, రవి, మాజీ ఎంపీటీసీ చంద్రపాల్ రెడ్డి, వీర్లపల్లి మాజీ సర్పంచ్ నర్సిం లు,విఘ్నేష్ రెడ్డి, బీసీ సేన నాయకులు జలజ, శ్రవంతి రాజ్, మరియు కాలనీవాసులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో పాటు కాలనీ మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతు తెలిపారు.

# కీసరగుట్ట మహాశివరాత్రి ఏర్పాట్లు పరిశీలించిన డిసిపి

**కీసర, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** ఈ నెల 13వ తేదీ నుండి 18వ తేదీ వరకు జరుగనున్న కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను డిసిపి శ్రీధర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు నగరం నలుమూలల నుండే కాకుండా వివిధ జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో విచ్చేస్తారని వారికి తగిన ఏర్పాట్లను చేయాలని





కీసరగుట్ట స్వామి వారి సన్నిధిలో డిసిపి శ్రీధర్



కీసరగుట్ట మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిసిపి శ్రీధర్

సూచించారు.అనంతరం క్యూలైన్లను పరిశీలించారు.క్యూ లైన్లలో నిలబడే భక్తులకు మంచినీటి సౌకర్యాన్ని కల్పించాలని కోరారు.అనంతరం డిసిపి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ చైర్మన్ తటాకం వెంకటేశ్ వేద పండితులతో కలిసి డిసిపిని శాలువాతో సన్మానించి స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కీసర సిఐ ఆంజనేయులు,ఏసిపి చక్రపాణి,ఎస్ఐ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథన్**

**శంకర్ పల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ప్రస్తుతం సాగుతున్న తెలంగాణలోని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ఎఐసిసి కార్యదర్శి కంచిపురం మాజీ ఎంపి విశ్వనాథన్ అన్నారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని హిమాయత్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల తరఫున ప్రచారం చేసిన ఎఐసిసి కార్యదర్శి, కాంచీపురం మాజీ ఎంపి విశ్వనాథన్, శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి.హిమాయత్ నగర్ ఎన్టీఆర్ చౌరస్తా నుండి భారీ ర్యాలీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గొల్ల విజయలక్ష్మి ్మ అశోక్ యాదవ్ ,కంజర్ల భాస్కర్‌ల తరఫు గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసిన విశ్వనాథన్, పట్నం మహేందర్ రెడ్డి.ఈ సందర్భంగా విశ్వనాథన్, పట్నం మహేందర్ రెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్రంలో అమలవుతున్న ఆరు గ్యారెంటీల విజయాలతో ప్రభుత్వం విజయాలను సాధిస్తుందని మున్సిపల్ ఎన్నికల్లో ఘన విజయం నమోదు చేస్తుందని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి అమలుపరుస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మున్సిపల్ ఎన్నికలతో పట్టణ ప్రాంతాల అభివృద్ధికి మరింత దహోదమవుతుందని వారు చెప్పారు. పార్టీ కార్యకర్తలు సమన్వయంతో అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. రంగారెడ్డి జిల్లాడిసిసి అధ్యక్షుడు చెల్లా నరసింహారెడ్డిపిసిసి అధికార ప్రతినిధి గౌరీ సతీష్ కుమార్ యాదవ్, పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మాణ్యయ్య, జోరంపల్లి మహేందర్ రెడ్డి, కంచర్ల భాస్కర్, అశోక్ యాదవ్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు రాజు నాయక్

**నందిగామ, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** మనసున్న మహారాజుగా మాజీ సర్పంచ్ జటావత్ రాజు నాయక్ నిరూపించుకున్నారు. ఎక్కడున్నా.. ఏ కార్యక్రమంలో ఉన్నా.. ఎంత బిజీ ఉన్న తనకు అగుపించిన వికలాంగులను దయాగుణంతో చేరదీయడం ఆయనకు అలవాటు. ఇదే కోవలో.. గురువారం నందిగామ మండలం సిడితండా గ్రామపంచాయతీ పాత భవనంలో రేషన్ దుకాణాన్ని సర్పంచ్ గబ్రుచౌవాన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే చెవులపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డిలు హాజరయ్యారు. ప్రారంభ వేడుకల్లో



వికలాంగుణ్ణి సన్మానిస్తున్న మాజీ సర్పంచ్ రాజ్ నాయక్.

సన్మానాలు, సత్కారాలు, మిఠాయిలు పంచుకుంటూ ఆనందంతో సభా ప్రాంగణంలో అందరూ బిజీ బిజీ ఉన్నారు. కాళ్లు లేక నడవలేని స్థితిలో కుర్చీలో ఒక్కడే దీన వదనంతో కూర్చున్న వికలాంగుణ్ణి చూసిన రాజు నాయక్ అతని దగ్గరికి వెళ్లి తన మెడలో వేసిన శాలువాను తీసి దసరు మెడలో వేసి ఖుషి చేయడం.. అక్కడున్న వారందరిలో చర్చనీయాంశమైంది.

## మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వందశాతం కేంద్ర ప్రభుత్వ నిధులే

**బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**



ప్రచారంలో పాల్గొన్న బిజెపి నాయకులు

**షాద్‌నగర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా 9 వ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్ కు మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిజెపికి ఓటు వేసి ప్యాట అశోక్‌ను గెలిపించాలని 9వవార్డు ఓటర్లను కోరడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వంద శాతం కేంద్రం నిదులే కాబట్టి ఇక్కడ బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు. అందరికి అవకాశం ఇచ్చారు ఈసారి అశోక్ కు అవకాశం ఇచ్చి దీవించాలని అన్నారు.షాద్ నగర్ మున్సిపాలిటీ అయినప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సున్నా అని అన్నారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైఫల్యాలను ఓటర్లకు వివరిస్తూ నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కమలం పువ్వు పై ఓటు వేసి అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించి 9వ వార్డును అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అభ్యర్థి ప్యాట అశోక్,బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, చేగు సుధాకర్ అప్ప, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీ ్రకాంత్ రెడ్డి, సర్పంచ్ బోయ అశోక్,అత్తాపురం మహేందర్ రెడ్డి, పిట్టల సురేష్, ఉప సర్పంచ్ ఇస్నాతి గంగాదర్,అనిల్ కుమార్ గౌడ్,కుడుముల బాల్ రాజ్, సూర్య నాయక్, శివలింగం, కావలి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మల్ చలం రాము, పుట్నాల సాయి కుమార్, నర్సింహా, గణేష్ నాయక్, కడావత్ రాజు నాయక్,దినేష్ రెడ్డి,వంశీ, మరాఠి సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వప్న కుటుంబ సభ్యులకు కవిత పరామర్శ

**చేవెళ్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** మొయినాబాద్ లోని కేతిరెడ్డి పల్లి గ్రామంలో లాయర్ స్వప్న ఉదంతం బాధ కలిగించిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. హత్యకు గురైన స్వప్న కుటుంబ సభ్యులను కవిత గురువారం పరామర్శించి ఓదార్చారు. లాయర్ స్వప్న త్వరలోనే పెళ్లి చేసుకుందామని అనుకున్నారని కానీ ఈ లోపే కుటుంబ సభ్యుల చేతిలోనే హత్యకు గురికావటం జీర్ణించుకోలేని విషయమన్నారు. స్వప్న ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన సరే పోలీసులు పట్టించుకోలేదని, కంప్లైంట్ ఇచ్చినప్పుడే పోలీసులు పట్టించుకుని ఉంటే ఇంత దారుణం జరిగేది కాదని అంతా చెబుతున్నారన్నారు. అన్ని సార్లు కంప్లైంట్ చేస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదో ప్రజలకు వివరించాలని, హైదరాబాద్ కు కూత వేటు దూరంలోనే ఇలాంటి సంఘటన జరగడం దురదృష్టకరమన్నారు.



బాధిత కుటుంబ సభ్యుల పరామర్శిస్తున్న కవిత

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE CUM IX ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, MEDCHAL MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
O.S.No.973 of 2025

Between:
Errolla Kishore & others ...Plaintiffs
AND
Errolla Krishna & another ...Defendants

NOTICE

To
Whomsoever it may concerned ...Defendant No.2

Please take notice that the above named Plaintiffs filed a suit for declaration of their status with the deceased Smt Errolla Sadalaxmi, wife of the late Errolla Swamy, and Declaration of Title and Perpetual Injunction in respect of the all that plot bearing No.153, ad-measuring 167.0 Sq. Yards or equivalent to 139.61 Sq.Meters, covered in Sy.Nos. 1240, 1243, 1244, situated at Shamirpet village, Shamirpet Mandal, Medchal Malkajgiri District against Mr. Errolla Krishna and to whosoever it may concerned and the above said suit is posted on 18-02-2026 at 10:30 AM for appearance and answers if any.

Therefore, I, hereby requested you to appear in the above said suit proceedings in O.S.No.973 of 2025 either in person or through an advocate on 18-02-2026 at 10.30 A.M., before the above Hon'ble Court, otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
Sd/-Mathi Chandra Sekhar
Advocate
R/o. Plot No.8, PSR Residency, B.H.E.L Vista, Near Dandamundi Enclave, Hyderabad-500055.
Cell 9393804880.



మాజీ ఎమ్మెల్యే పుట్టిన రోజున
## ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

**దోమ, పిబ్రవరి 5, ప్రభాతవార్త:** మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భముగ గురువారం నాడు దోమ మండల కేంద్రములోని ప్రభుత్వ ఆసుపత్రిలో బిఆర్ ఎస్ నాయకులు రోగులకు పండ్లు అందజేశారు. ఈ సంద ర్భముగ పర్గి మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి బిఆర్‌ఎస్ ప్రభు త్వ హాయంలో చేసిన సేవలను గుర్తు చేసి ప్రజలకు వివరించారు. కెసిఆర్ ప్ర భుత్వ ఆసుపత్రిలకు ఎంతోమేలు చేశా రని, ప్రభుత్వఆసుపత్రిలో కాన్పు జరిగితే చిన్నారులకు కెసి ఆర్ కిట్టుతోపాటు రూ.12వేలు అందించడముజరిగేదని తెలిపారు. అనంతరం పర్గిలో మహేశ్‌రెడ్డి ఇంటికి వెళ్ళి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమ ములో దోమ మండల సర్పంచుల సంఘం మాజీ అధ్య క్షులు రాజిరెడ్డి, మాజి జడ్‌పిటిసి లక్ష్మయ్య, మాజి ఎం పిపి రాజగోపా లాచారి, మండలపార్టీ అధ్యక్షులు గోపాల గౌడ్, మాజి కోఆప్షన్‌ఖాజపాషా, వార్డుమెంబర్లు శ్రవన్, మైనోద్దీన్, శ్రీనివాస్‌రెడ్డి , ఖమర్, బండిసాయిలు , పెంటయ్య, తదిత రులు పాల్గొన్నారు.



ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో..
## రక్తదాన శిబిరం
దాతల నుండి 190 యూనిట్ల రక్తం సేకరణ

**ఘట్‌కేసర్ రూరల్, ఫిబ్రవరి 5, ప్రభాత వార్త:** ప్రాణాలను కాపాడటంలో రక్తం ప్రాముఖ్యత ఎంతో ఉంటుందని యూ నివర్సిటీ ఆడ్మిషన్ల డైరక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావు అన్నారు. పోచారం డివిజన్ వెంకటాపూర్ అనురాగ్ యూనివర్సిటీ లో ఎన్‌ఎస్‌ఎస్ సెల్ 3,5,6 యూనిట్ల వారు సామాజిక బాధ్యతలో భాగంగా రక్తదాన శిబిరాన్ని గురువారం ఏర్పాటు చేశారు. రక్తదాన శిబిరాన్ని యూనివర్సిటీ ఆడ్డిషన్ల డైరక్టర్ మహిపతి శ్రీనివాస్ రావు, ఎన్‌ఎస్‌ఎస్ యూనివర్సిటీ ఆఫీసర్ సి. మల్లేశ్‌లు రిబ్బన్ కత్తిరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి ప్రాణాలను కాపాడటంలో రక్తానికి గల ప్రాధాన్యతను వివరించారు. విద్యార్థులలో మానవతా విలు వలను పెంపొందించేందుకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశా మని అన్నారు. కళాశాల అధ్యాపక బృందం, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల సహకారంతో దాదాపు 190 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు తెలిపారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ లయన్స్‌క్లబ్, ఆరాధ్య బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తాన్ని విద్యార్థుల నుండి సేకించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ కె. హరికృష్ణ, ఎఐ విభాగాధిపతి డాక్టర్ ఎ. మల్లిఖార్జున్, 3,5,6 ప్రోగ్రామ్ అధికారులు పురుషోత్తం, సంతోశ్‌కుమార్, బాల కృష్ణ, అధ్యాపకులు, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ గోడ పత్రిక విడుదల



గోడ పత్రిక విడుదల చేసిన గ్రామస్తులు, నాయకులు

**యాచారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** యాచారం మండలం ధర్మన్నగూడ గ్రామంలో దేవాదాయ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో . ధర్మన్నగూడ గ్రామ ప్రజలు దేవాదాయ పరి రక్షణ కమిటీ సభ్యులు గోడ పత్రిక గురువారం విడుదల చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతి థులుగా ధర్మన్నగూడ దేవా దాయ పరిరక్షణ కమిటీ గ్రామ అధ్యక్షులు బిలకంటి మల్లారెడ్డి కమిటీ గ్రామ కార్యదర్శి మండల సత్యనారాయణ బండ మల్లేష్ శశిధర్ రెడ్డి మండల నరసింహ పెరుమండ్ల సత్యం మం డల గోపాలకృష్ణ. మాజీ సర్పంచ్ మండల బాషయ్య గ్రామ పెద్దలు హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ధర్మన్నగూడ గ్రామం లో గత 20 సంవత్సరాల క్రితం గ్రామ మాజీ ఎంపీటీసీ గౌర మల్లేష్ సర్వేనెంబర్ 98 /2 గల 300మూడు ఎకరాల భూమిని గుడి పూజారి నుంచి గ్రామంలో కొంతమంది వ్యక్తులని తయారు చేసుకొని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి . దేవదాయ కమిటీ పేరుతో గౌర మల్లేష్ ఆయన భార్య గౌర వసంత గారి పైన రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపిం చారు. ఈ మూడు ఎకరాల భూమిని. గత 20 సంవత్సరాలు నుండి గౌర వసంత సాగు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ భూమిని దేవాదాయశాఖ అధికారులు అధికారులు స్పందించి ఈ భూమిని పూర్తిగా దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం
సర్పంచ్ రవీందర్ నాయక్



నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న నేతలు

**కుల్కచర్ల, ఫిబ్రవరి5, ప్రభా తవార్త:** ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరమని సర్పంచ్ రవిందర్ నాయక్ అన్నారు. గురువారం మండల పరిధిలోని చెరువుముందలి తాండ గ్రామ పంచాయతీలో నేరలకుంట తాండ లో పాల్‌త్య నిలమ్మకు చెందిన ఇందిరమ్మఇళ్లును స్థానిక సర్పంచ్ మరియు గ్రామ నాయకులతో కలిసి గృహ ప్రవేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ రవిందర్ నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. అర్హులైన వారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ టోప్య నాయక్, హౌసింగ్ ఏఈ హర్షవర్ధన్, పంచాయతీ కార్యదర్శి జ్యోతి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు
పాల్గొన్న బిఆర్‌ఎస్ నేతలు

**కుల్కచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో మాజి ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో మాజి ఎపి టిసి మాలే కృష్ణయ్య గౌడ్, పార్టీ మాజి అధ్యక్షులు సార శ్రీనివాస్, మాజి వైస్ ఎంపిపి రాజశేఖర్ గౌడ్, మాజి ప్రధాన కార్యదర్శి నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర్ కొండయ్య, సినియర్ నాయకులు రాజు, రాములు గౌడ్, మొగులయ్య, బిచ్చయ్య, ఆంజనేయులు, లక్ష్మణ్,



మాజి ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నేతలు

# మట్టిలోని మాణిక్యాలు గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక

**రాష్ట్ర స్థాయిఆటల పోటీలలో తిమ్మాపూర్ విద్యార్థినులు**

**కందుకూరు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త :** ఈనెల ఐదు నుండి 8వ తేదీ వరకు జరిగే ఎనిమిదవ తెలంగాణ అంతర్ రాష్ట్ర సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు తిమ్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ఎంపికైనరు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె శ్రీకాంత్ రెడ్డి ,వ్యాయామ ఉపాధ్యాయుడు భాస్కర్ ఆనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలోనూ రాణిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని, విద్యార్థినులు సాయి దీక్షి త సర్వ శ్రీజ రాష్ట్రస్థాయి జట్లకు ఎంపిక కావడం అభినందనీయమని ఇది తోటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని అభినందించారు .మట్టిలోని మాణిక్యాల వలె గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి జట్లకు ఎంపిక కావడం వారి కృషి పట్టుదలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పాఠశాల నుండి గతంలోనూ జిల్లా స్థాయి క్రీడాకారులుగా ఎంపిక కావడం జరిగిందని ఇకముందు వీరిని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులు రాష్ట్రస్థాయికి అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా సాయి దీక్షి త రంగారెడ్డి జిల్లా సబ్ జూనియర్ వాలీబాల్ పోటీలకు ఎంపిక కాగా సర్వ శ్రీజ ఎస్ జి ఎఫ్ బాలికల జట్టుకు ఎంపిక అయ్యారు. వీరు ఇరువురు తొమ్మిదవ తరగతి చదువుతున్నారని వీరు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి ,కన్న తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు పాల్గొని విద్యార్థినిలను అభినందించారు.

### ఈ నెల 13 తేదీ నుండి కీసరగుట్టలో జాతర క్రీడోత్సవాలు

**కీసర, ఫిబ్రవరి5, ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీభవానీరామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈ నెల 13వతేదీ నుండి క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన, క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి, జిల్లా విద్యాధికారి విజయకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 13,14వ తేదీలలో బాలుర, బాలికలకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, 17వ తేదీన బాలురకు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ ఆటలను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. మేడ్చల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, క్రీడాకారులు, యువజనులు కీసరగుట్టలో జరిగే క్రీడోత్సవాలలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రిజిస్ట్రేషన్ మరియు ఎంట్రీ ఫీజును 11వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు కీసరలోని ఎంఆర్‌పిఎస్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.



కొడంగల్‌లో

12వ తేదీన ఉదయం 11 గంటలకు ఎంఆర్‌పిఎస్‌లో డ్రా తీయబడునని తెలిపారు. పూర్తి వివరాల కొరకు మేడ్చల్ జిల్లా ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కిష్టయ్య ఫోన్ నంబరు 94418 12050 సంప్రదించవలసిందిగా కోరారు.

## -రైల్వేవంతెన నిర్మాణ పనులు పూర్తి చేయండి
## -8న వివేకానంద నుంచి అంబేద్కర్‌కు ర్యాలీ
## -బాధిత మహిళల ఆవేదన

గేటుతో ప్రాణాలు పోయాయి..

# మా వెతలు పట్టవా !

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో రైలుగేటుపై నిర్మిస్తున్న వంతెన పనులు ఏళ్ల తరబడి నత్తనడకన జరుగుతుండటంతో తీవ్ర అవస్థలు పడుతున్నామని మహిళలు ఆందోళన వ్యక్తం చేశారు. ఘట్‌కేసర్ డివిజన్ ఇడబ్ల్యుఎస్‌కాలనీ కమ్యూనిటీ మైదానంలో గురువారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్థానిక మహిళలు ఆర్‌ఓబి నిర్మాణంలో జరుగుతున్న జాప్యంపై మాట్లాడారు. 2013లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించారని ఇప్పటి వరకు పూర్తి చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. రైల్వేగేటు కారణంగా అత్యవసరంగా ఆసుపత్రికి వెళ్తున్న క్రమంలో తమ కుమారులు ప్రాణాలు కోల్పోయారని ఇద్దరు బాధిత మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 ఏండ్లుగా ముగ్గురు ఎమ్మెల్యేలు మారినప్పటికి వంతెన పూర్తి చేయకపోవడంతో వారికి ప్రజల సమస్యపై చిత్తశుద్ధి లేదని స్పష్టమవుతుందని విమర్శించారు. ఆర్‌ఓబి నిర్మాణంలో జాప్యం జరుగుతుందని పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, జిల్లా కలెక్టర్లను కలిసి వినతిపత్రాలు అందజేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. వంతెన కారణంగా రైల్వేగేటు మూసివేయడంతో మాధవరెడ్డి వంతెన చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తుందని, అత్యవసర సమయాల్లో అంబులెన్సులు, క్యాబ్ కూడా గేటు ఇవతలకు రావడం లేదని వాపోయారు. వంతెన పనులు చేపట్టిన కాంట్రాక్టర్ గురుకుల్ వద్ద జరిగిన మంత్రి మల్లారెడ్డి చేత పునర్నిర్మాణ పనుల కార్యక్రమంలో ఆరు నెలలో వంతెన పూర్తి చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు అవుతుందని కార్మికులను తక్కువ సంఖ్యలో పెట్టి నిర్లక్ష్యం చేస్తున్నారని ఇదే కాంట్రాక్టర్ బైపాస్ రోడ్డు వద్ద మాత్రం వేగంగా పనులు చేస్తున్నారని ఆరోపించారు. పాలకులు, అధికారులు వంతెన సమస్యపై నిర్లక్ష్యం చేస్తుండటంతో తమకు తిప్పలు తప్పడం లేదని, గేటు ఇవతల నాలుగు కళాశాలలు, పాఠశాలలు ఉన్నాయని బైపాస్ రోడ్డు, బస్‌టెర్మినల్ నుంచి విద్యాసంస్థలకు వెళ్లడానికి ఆటోలలో మాధవరెడ్డి వంతెన మీదుగా తిరిగి వెళ్లాల్సి వస్తుందని విద్యార్థులు ఆటోలకు అధికంగా డబ్బులు ఇస్తున్నామని వారు వాపోయారు. ఇప్పటికే 13 సంవత్సరాలు ఆలస్యం అయ్యిందని వంతెన నిర్మాణ పనులు వేగంగా చేయాల్సి ఉండగా జాప్యం చేస్తున్నారని, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాత్రం 90 శాతం పూర్తి అయ్యిందని ప్రకటిస్తూ తమ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. కొండాపూర్, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, బాలాజీనగర్, గాంధీనగర్, మేడపాటినగర్ తదితర కాలనీ ప్రజలు వంతెన పూర్తి కాక 13 సంవత్సరాలుగా నానా తంటాలు పడుతున్నారని వాపోయారు. వంతెనను పూర్తి చేయడంలో అధికారులు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యధోరణిపై ఈనెల 8న ఆదివారం ఇడబ్ల్యుఎస్‌కాలనీ చౌరస్తా స్వామి వివేకానంద విగ్రహం నుంచి ఎదులాబాద్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వరకు మహిళలతో శాంతియుతంగా నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇడబ్ల్యుఎస్‌కాలనీ మహిళలు

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆకస్మిక తనిఖీ

..ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలి
..జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి, స్వర్ణకుమారి

**కోట్‌పల్లి, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ప్రతి గర్భిణీకి ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా వైద్య సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి స్వర్ణకుమారి అన్నా రు. గురువారం నాడు కోట్‌పల్లి మండల కేంద్రంతో పాటు కరీంపూర్, బార్వాద్ ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా సిబ్బంది హాజరు పట్టిక, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలో జరుగుతున్న జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇప్పటివరకు అయిన కాన్పుల వివరాలతో కూడిన రికార్డులను, పరిశీలించారు. అదే విధంగా గర్భిణీల ఆరోగ్య పరిస్థితులు, డెలివరీలకు సంబంధించిన డ్యూలిస్టు వివరాల రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రయోగశాల(ల్యాబ్) ఫార్మసీ, లేబర్ రూంలను తనిఖీ చేసి సదుపాయాలపై సమగ్రంగా పరిశీలన చేశారు. అనంతరం అమె మాట్లాడుతూ. ప్రతి గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పులు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మంచి సేవలందించాలన్నారు. ప్రజలకు అన్నిరకాల వైద్య సదు పాయాలు సమర్థవంతంగా అందేలా కృషి చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో మండల వైద్యాధికారి మేఘన, సిబ్బంది తదితరులు ఉన్నారు.



## యాచారం అభివృద్ధికి కేంద్ర సహకారం



కేంద్ర మంత్రితో సర్పంచ్ విజయ్ కుమార్, బిజెపి నాయకులు

### కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హామీ

**యాచారం, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** గ్రామ సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వ నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సంద ర్భంగా గ్రామంలో మౌలిక సదుపాయాల అభి వృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధం మరియు ప్రజలకు అవసర మైన ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై మంత్రికి వివరించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి గ్రామ అభివృద్ధికి సంబంధించిన అంశాలను శ్రద్ధగా పరి శీలించి, సాధ్యమైనంత మేర కేంద్ర ప్రభుత్వం తరఫున సహకారం అందిస్తామని హామీ ఇచ్చా రు. ఈ సమావేశం నందివనపర్తి గ్రామ అభి వృద్ధికి దోహదపడే ముఖ్యమైన ముందడుగుగా భావించబడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నాయిని బుచ్చిరెడ్డి, గోగికర్ రమేష్ , జలేందర్ రెడ్డి , ఒంగూరి మల్లేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమిని కాపాడండి

సర్పంచ్‌కి వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు

**యాచారం, ఫిబ్రవరి5, ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోనిమాల్ అనుబంధ గ్రామమైన కిషన్‌పల్లిలోని 731 సర్వే నెంబర్ ప్రభుత్వం భూమి ఆక్రమణ గురవు తుందని సర్పంచ్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ..ఇందులో కొన్ని ఇండ్లు, ప్రభుత్వ పాఠశాల, వాటర్ ట్యాంక్, పశువుల దొడ్లు ఉన్నాయని అందులో ఇంకా కొంత మిగులు భూమి ఉంది, దాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించి అక్రమ కట్ట డాలు కడుతున్నారని ఆరోపించారు. ఆ కట్టడాలకు గ్రామ పంచాయతీ నుండి ఎలాంటి అనుమతులు లేవని, నల్లా కలెక్షన్ ఇవ్వకూడదు అని గ్రామ సర్పంచ్, కార్యదర్శి బెల్లి అశోక్, రాజు లకు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా గ్రామంలో అంగన్ వాడి భవనం, డ్వాక్రా భవనం లేక చిన్నారులు, మహిళలు ఇబ్బంది పడుతున్నా రని అందుకు ఆ స్థలాన్ని ప్రభుత్వ భవనాలు కట్టడానికి కానీ క్రీడాస్థలానికి కాని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మల్లమ్మ, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



సర్పంచ్ వార్డు సభ్యులకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

## ప్రొద్దుతిరుగుడు పంటపై రైతులకు అవగాహన

**తలకొండపల్లి ఫిబ్రవరి5, ప్రభాత వార్త:** రంగారెడ్డి జిల్లా లోని తలకొండపల్లి మండలం, పడకల్ గ్రామంలో గురువారం నాడు నేషనల్ మిషన్ ఆన్ ఎడిబుల్ ఆయిల్స్ స్కీం క్రింద ప్రొద్దుతిరుగుడు పంట సాగుపై రైతులకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమంనిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ డోకురిసునీత ప్రభా కరరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమా వేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా మాట్లాడుతూ, రైతులకు పంటల సాగుపై మార్గదర్శకాలు అందించారు. శిక్షణలో భాగంగా విత్తనాల ఎంపిక, సరైన విత్తే సమయం, ఎరువుల వినియోగం, నీటి నిర్వహణ, పురుగు–రోగ నియంత్రణ మరియు అధిక దిగుబడి సాధించే ఆధునిక పద్ధతులపై వివరంగా తెలియజేశారు. నూనెగింజల పంటల సాగు ద్వారా రైతులు అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. అంతరం గ్రామములోని 20 మంది రైతులపొలాలను సందర్శించి పొద్దు తిరుగుడు పంట స్థితిని రైతులతో పరిశీలించారు. ఈ కార్యక్రమములో స్థానిక సర్పంచ్ డో కురి సునీత ప్రభాకర్ రెడ్డి, అసి స్టంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ పద్మజ, శోభారాణి, శాస్త్రవేత్త హిమబిం దు, మండల వ్యవసాయ అధికారి రేణుక చక్రవర్తినీ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతుశిక్షణలో మాట్లాడుతున్న జిల్లా అధికారి ఉష

## డంపింగ్‌యార్డును తొలగించాలని స్థానికుల డిమాండ్

-కాలుష్యంతో నిరుపయోగంగా వైకుంఠధామం

**ఘట్‌కేసర్, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ డివిజన్ కొండాపూర్ సమీపంలోని డంపింగ్‌యార్డును తొలగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. డంపింగ్‌యార్డు నిర్వహణ కారణంగా పరసర కాలనీల ప్రజలు వాయు కాలుష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కొండాపూర్, ఎన్‌ఎఫ్‌సీనగర్, సింగరేణికాలనీ, ఇడబ్ల్యుఎస్‌కాలనీ, లేక్‌వ్యూ కాలనీల నుంచి నాయకులు వచ్చి డంపింగ్‌యార్డును పరిశీలించారు. డంపింగ్‌యార్డుతో ఎదురవుతున్న సమస్యలను జిహెచ్‌ఎంసి అధికారులకు తెలియజేసినట్లు వారు విలేకరులకు తెలియజేశారు. ఈమేరకు ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ అల్లూరి వాణిని కలిసి వినతిపత్రం అందజేశామని వారు పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో కొండాపూర్, ఎన్‌ఎఫ్‌సీనగర్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు సింగరేణికాలనీ వాసులు డీసీని కలిసి డంపింగ్‌యార్డు సమస్యను తెలియజేశారు. 10 సంవత్సరాల క్రితం కొండాపూర్ ప్రభుత్వభూమిలో అధికారులు డంపింగ్‌యార్డును ఏర్పాటు చేయగా నిత్యం చెత్తను సేకరించి ఇక్కడ డంప్ చేసి తగులబెడుతున్నారని తెలిపారు. డంపింగ్‌యార్డులో సాధారణ వ్యర్థాలే కాకుండా ప్రమాదకర, విషపూరిత వ్యర్థాలను కూడా వేస్తున్నారని దీంతో దుర్గంధం వ్యాపించి భూగర్భజలాలు కలుషితం అవుతున్నాయని, చెత్తకు నిప్పుపెడుతుండటంతో దట్టమైన పొగ వ్యాపించి పరిసర ప్రాంతాలలో వాయుకాలుష్యం ఏర్పడుతుందని సమీపంలోని హెచ్‌పిసిఎల్ కంపెనీ ఉన్నందున అగ్నిప్రమాదం జరిగే ఆస్కారం ముందని చెత్త తగులబెట్టకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. డంపింగ్‌యార్డు పక్కనే ఉన్న ప్రభుత్వభూమిలో హిందూ స్మశానవాటికకు రెండెకరాల స్థలం కేటాయించగా మున్సిపల్ నిధులు రూ.75 లక్షలు వెచ్చింది వైకుంఠధామాన్ని అభివృద్ధి చేశారు. కాగా కాలుష్యం కారణంగా వైకుంఠధామం వినియోగించుకునే పరిస్థితి లేకపోవడంతో నిరుపయోగంగా మారింది. డంపింగ్‌యార్డు దగ్గర ఉన్న లేక్‌వ్యూ, సింగరేణికాలనీ వంటి వెంచర్లలో ఇళ్లు నిర్మాణం చేసుకునే వారు కాలుష్యానికి భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్ దృష్ట్యా ఇక్కడి నుంచి డంపింగ్‌యార్డును శాశ్వతంగా తొలగించే విధంగా ప్రభుత్వానికి తెలియజేసి తమను కాలుష్యం బారినుంచి కాపాడాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరక్టర్ చిల్కూరి మచ్చేంధర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ దక్కి రమేశ్, మాజీ ఎంపిటిసి రేసు లక్ష్మారెడ్డి, నాయకులు బర్ల రాధాకృష్ణ, అంజనేయులు, భాస్కర్‌గౌడ్, సాయికుమార్, ప్రశాంత్, యాదిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కాశిరెడ్డి, ఓంప్రకాష్‌రెడ్డి, శ్రీధర్, నాగరాజు, శ్యామ్‌సుందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, రవి, మహేందర్‌రెడ్డి, సురేశ, సందీప్, సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, జశ్వంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డ్‌ను పరిశీలిస్తున్న స్థానిక నాయకులు, కాలనీవాసులు

## ఒక్క సిసి కెమెరా 100 మంది పోలీసులతో సమానం

సర్పంచ్ గడం వెంకటయ్య

**కుల్కచర్ల, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఒక్క సిసి కెమెరా 100 మంది పోలిసులతో సమానమని సర్పంచ్ గడం వెంకటయ్య అన్నారు. మండల పరిధిలోని పిరంపల్లి గ్రామంలోని ప్రథమీక పాఠశాలలో గత నెలలో దొంగతం జరిగింది. ఆ విషయంపై గ్రామ ప్రభుత్వ ఉద్యోగుల దృష్టికి వేళ్లడంతో తమ సోంత డబ్బుతో గురువారం ప్రథమీక పాఠశాలలోని సిసి కెమెరా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ఉపా ధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో కానిస్టేబుల్ యాదయ్య, శ్రీని వాస్, ఉపాధ్యాయుడు శ్రీనివాస్, సినాయర్ నాయకులు మురళికృష్ణ, నక్క నర్సింలు, పెంటయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలవేలు, అరుణ తదితరులు పాల్గొన్నారు.



సిసి కెమెరా ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు

## పోలీస్ అధికారుల ఆకస్మిక తనిఖీ

**ఆమనగల్లు, ఫిబ్రవరి 5, ప్రభాతవార్త:** ఫిబ్రవరి 11న జరగనున్న ఆమనగల్లు మున్సిపాలిటీ ఎన్నికలలో గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నట్లు మహేశ్వరం డిసిపి నారా యణరెడ్డి అన్నారు. మహేశ్వరం ఎసిపి జానకి రెడ్డి తో కలిసి గురువారం ఆమనగల్లు పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రానున్న ఎన్నికలలో బందోబస్తు నిర్వహణ తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలోని విటాయిపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి పరిసరాలను పరిశీ లించారు. ఈ సందర్భంగా సిఐ జానకిరామ్ రెడ్డి, ఎస్సై బి వెంకటేశ్ లు ఎన్నికల ఏర్పాట్ల వివరాలను డీసీపీకి వివరించారు.

విటాయిపల్లి పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిసిపి

